# నేడు గండికోటలో
# ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం

### విజయవంతం చేయాలి : కలెక్టర్ శివశంకర్ లోతేటి

కడప, మేజర్‌న్యూస్: ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుండి గండికోటలో ఘనంగా నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రపంచ పర్యాటక దినోత్సవం లో భాగంగా గండికోటలో ఈక్వెస్ట్ ట్రైన్ ఫెసిలిటీ, చిల్డ్రన్స్ పార్క్, ఏటీఎం పార్కింగ్ ఏరియా, ఎంట్రెన్స్ గేట్ తదితర వాటిని ముఖ్య అతిథులు ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే సాయంత్రం 5.30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి గండికోట లోగో, పాంప్లెట్ ను లాంచ్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాల్ల ఆదినారాయణ రెడ్డి, జిల్లాలోని ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు రాజకీయ నాయకులు, ఇతర ప్రముఖులు, జిల్లా అధికారులు హాజరుకానున్నారని తెలిపారు. గండి కోట ఉత్సవాలకు 27న ఏపిఎస్ఆర్టీసి వారు కడప నుండి ఏర్పాటు ప్రత్యేక బస్సుల ఏర్పాటు చేశామని ఈ బస్సులు కడప నుండి ఉదయం 9.00 గం. లకు మరియు మధ్యాహ్నం 12.00 గం. లకు స్పెషల్ సర్వీస్‌లు గండి కోటకు నడుపబడును మరల తిరుగు ప్రయాణం రాత్రి 7.30 జమ్మలమడుగు – గండికోట మధ్య ఉదయం 8.00 గం.ల నుండి సాయత్రం 5.00 గం.ల వరకు ప్రతి గంటకు బస్సు నడుపబడతాయన్నారు. ఈ ఉత్సవాలలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.


18 వసంతాలు
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 : పేజీలు 8


# ఈవీఎంల గోడౌన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



కడప, మేజర్‌న్యూస్: గురువారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పరిశీలించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా.. ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను తనిఖీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ చంద్రమౌళి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తంబల్లపల్లిలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

**తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రక్షాళన జరగాలి-ఆరోగ్యశ్రీ ని సద్వినియోగం చేసుకోండి.**
**అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రక్షాళన చేసి ప్రతి నిరుపేద కు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడానికి ప్రభుత్వాసుపత్రిలో ప్రక్షాళన జరగాలని ఆస్పత్రిలోని సమస్యల పరిష్కారానికి తన పూర్తి సహకారం ఉంటుందని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి హామీ ఇచ్చారు. గురువారం ఆయన తంబళ్లపల్లె సిహెచ్సీని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో హాజరు రిజిస్టర్, పీడియాటిక్ కేసులు, ఆస్పత్రి ప్రసవాలు,డాక్టర్లు, సిబ్బంది పనితీరుపై మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య ను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేస్తూనే ఇన్ పేషెంట్లు తగ్గడం తోబాటు డెలివరీలు తగ్గడం పై అసంతృప్తి వ్యక్తం చేసి ఆరోగ్యశ్రీని సద్విని చేసుకొని ఆసుపత్రికి పరోక్షంగా నిధులు సమకూర్చుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు సకాలంలో అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆస్పత్రిలో పర్యవేక్షణ పై ప్రశంసిస్తూ ఇంకా మెరుగుపడాలని తెలిపారు. అనంతరం డిస్పెన్సరీ, స్కానింగ్ సెంటర్, ఆపరేషన్ థియేటర్, బాలింతల వార్డులు పరిశీలించి రోగుల బెడ్లపై వాడే బెడ్ షీట్లు శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. ఆసుపత్రిలో కానీ డాక్టర్ పోస్టులు భర్తీ తో పాటు ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు, నూతన భవనాల లో మెటీరియల్ ఏర్పాటు పై సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. ఆస్పత్రి లో పోస్టుమార్టం నిర్వహించేలా చూడాలని స్థానిక ప్రజలు కోరగా ఆస్పత్రిలోని సమస్యలపై వెంటనే డిసిహెచ్ఓ తో మాట్లాడి ప్రతి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆసుపత్రి గేటు స్థలం ఆక్రమణ పై కలెక్టర్ ఆగ్రహం ప్రభుత్వ ఆసుపత్రి పురాతన గేటు స్థలం వాస్తు పేరుతో గేటు మార్చారని ఆ స్థలం ఆక్రమిస్తున్నారని స్థానిక టిడిపి నాయకుడు పురుషోత్తం తదితరులు కలెక్టర్కు ఫిర్యాదు చేయగా ఆయన వెంటనే స్పందించి సాయంత్రం లోపు ఆక్రమించిన స్థలంలోని గుంతలను పూడ్చి స్వాధీనం చేసుకొని ప్రభుత్వ స్థల బోర్డు ఏర్పాటు చేయాలని ఆస్పత్రి ప్రహరీ ముందు గల స్థలాలపై పూర్తి నివేదికలు తనకు పంపాలని తాసిల్దార్ హరి ప్రసాద్ ను ఆదేశించారు. తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన 6లో

# వంద రోజుల్లో వంద మంచి పనులు చేశాం

## పులివెందుల టీడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

చక్రాయపేట, మేజర్‌న్యూస్: మారెళ్ళ మడక సచివాల యంలో ఏర్పాటుచేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి పులివెం దుల టిడిపి ఇంచార్జ్ రవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎన్నికల్లో ఏదైతే హామీలు ప్రజలకు ఇచ్చామో వాటిని వందరోజుల పరిపాలనలో చేసి చూపించామని మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. పెన్షన్లు రూ. 3000 నుండి 4000లకు పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు తిరిగి ప్రారంభిస్తున్నామని తెలిపారు. లాండ్ టైటిల్ యాక్ట్ చట్టాన్ని అడ్డం పెట్టుకొని జగన్మోహన్ రెడ్డి పేదల భూమిలను లాక్కునే ప్రయత్నం చేశాడని కూటమి ప్రభుత్వాధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు చేశామని అన్నారు. దీపావళి పండుగ రోజున మహిళల కు దీపం పథకం పేరుతో ఒక్కొక్కరికి మూడు సిలిండర్లను అందజేసే కార్యక్రమం కూడా చేపడతామన్నారు. మహిళలకు ఉచితం బస్సు ప్రయాణం కూడా త్వరలోనే ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. చక్రాయపేట మండలంలో చిన్న చిన్న సమస్యలు ఉండటం తన దృష్టికి రావడం జరిగిం



దని త్వరలో సమస్యలను పరిష్క రించి కష్టపడిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన మంచిని గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని అందుకు సచివాలయ ఉద్యోగులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట మండల ఇన్చార్జ్ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో సోమశేఖర్, ఎమ్మార్వో విజయ కుమారి, బిజెపి రామచంద్రారెడ్డి మండలం ఉపాధ్యక్షులు చంద్ర, అశోక్, సర్పంచులు కిరణ్ కుమార్ రెడ్డి నరసింహులు, ఏపీఎం ఆంజనే యులు, వ్యవసాయ అధికారి నవంత్ బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యం

**క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలి**
**క్రీడలలో మెరుగైన అవకాశాలు**
**స్కూల్ గేమ్స్ అండర్ 19 సెక్రటరీ శారద**



8లో

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలి

### ఎస్బిఐ కాలనీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు స్థానిక ఎస్.బి. ఐ.కాలనీ సచివాలయం పరిధి నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాముడు ప్రభుత్వ 100 రోజుల పాలన గురించి ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తామన్నారు.అలాగే ప్రజలు కూడా పురపాలక సంఘము నకు చెల్లించ వలసిన ఆస్తి పన్ను నీటి పన్నులను సకాలంలో చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం నోడల్ అధికారి ముని కుమార్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గువ్వల చెరువు ఘాట్ మృతుల కుటుంబాలకు అండగా బీటెక్ రవి



చక్రాయపేట, మేజర్‌న్యూస్: ఇటీవల గువ్వల చెరువు ఘాట్ వద్ద ప్రమాదంలో మృతి చెందిన చక్రాయపేట మండలం కొండాగారి పల్లెకు చెందిన మృతుల కుటుంబాలను పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 50వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు అలాగే కుటుబానికి ఒక ఉద్యోగం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. పిల్లల చదువు బాధ్యతలు తీసుకుంటామని వారికి అన్ని విధాల సహాయక సహకారాలు అందిస్తామని పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ మహేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు చంద్ర, యోగేశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ

### మున్సిపల్ కమిషనర్ రాముడు



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు గురువారం ఉదయం మరియు మధ్యాహ్నం సమయంలో అన్నా క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేస్తూ ఎంత మందికి సరఫరా చేస్తున్నారు ఎంతమందికి వడ్డిస్తున్నారు అని అన్నా క్యాంటీన్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.వంటల రుచి గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.మెనూ ప్రకారం ప్రజలకు ఆహారాన్ని సరఫరా చేయాలన్నారు నిర్వాహకులకు సూచనలు సలహాలు అందిస్తూ నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అన్న క్యాంటీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం

### టిడిపి బూత్ కన్వీనర్ అన్వర్ భాష



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని 59వ బూత్ పరిధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ అన్వర్ భాష పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా ఆయన అతని బూత్ పరిధిలో ప్రతి ఇంటికి తిరుగుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన గురించి అలాగే ప్రజలకు చేస్తున్న అభివృద్ధి సంక్షేమల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల పంచాయతీ 3 సెక్రటరీ కేశవరెడ్డి వీఆర్వో వెంకట లక్ష్మమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ సిద్ధు ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# కడప ఎం.ఎస్.ఎం.ఈ.నీ తరలించవద్దు

### జీవో నెంబర్ 56 రద్దు చేయాలి- డివైఎఫ్ఐ




జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: 2024 సెప్టెంబర్ 24వ తేదీ రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో ఆర్డర్ పేరిట విడుదల చేసిన, కడప జిల్లా కొప్పర్తి మేఘ ఇండస్ట్రియల్ హబ్ అనుసంధానంగా మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ టెక్నాలజీ, టెస్టింగ్ సెంటర్ కేంద్ర ప్రభుత్వం ఇస్తే దానిని రాష్ట్ర ప్రభుత్వం క్యాపిటల్ డెవలప్మెంట్ అథారిటీ అమరావతికి తరలించడం దారుణమని తక్షణమే జీవో నెంబర్ 56 రద్దు చేసి ఎంఎస్ఎంఈ టెక్నికల్ సెంటర్‌ను తరలింపు ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐగా తీవ్రంగా ఖండిస్తున్నామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివ కుమార్ విమర్శించారు. గురువారం నాడు జమ్మలమడుగు లోని స్థానిక పాత బస్టాండ్ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టారు. సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ... వై. యస్.రాజశేఖర్ రెడ్డి సీ.ఎం.గా ఉన్నప్పుడు రాయలసీమ నడిబొడ్డియైన కడప జిల్లాలో, ఈ ప్రాంత దీర్ఘకాల కరువు తీర ప్రాంతంగా ఉన్నందున ఉపాధి అవకాశాల కోసం కొప్పర్తి మేఘ ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు ప్రయత్నించారని, ఆ తర్వాత కొప్పర్తి హబ్ ఏర్పడిందని, కేంద్ర ప్రభుత్వం కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్బును అభివృద్ధి చేస్తామని 2024- 25 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సమావేశాల్లో కూడా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రస్తావన చేశారని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్‌కు అనుసంధానంగా మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ టెక్నాలజీ అండ్ టెస్టింగ్ సెంటర్‌ను చంద్రబాబు నాయుడు రాయలసీమ వాసైన సీ.ఎం.గా ఈ ప్రాంత నిరుద్యోగ విద్యావంతులైన యువతి, యువకులకు 17 రంగాల్లో ఉచిత స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇవ్వటానికి ఏర్పాటు చేసిన కేంద్రా ప్రభుత్వం అమరావతికి తీసుకెళ్లడం దురదృష్టకరమన్నారు. అవసరమైతే అమరావతిలో మరో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అంతేగాని కడప నుండి అమరావతి క్యాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ కి తీసుకెళ్లడం వై.ఎస్. కుటుంబం పై ఉన్న ద్వేషంతో కడప జిల్లాకు, ఈ ప్రాంత ప్రజలకు, రాయలసీమ కరువు పీడిత ప్రాంత నిరుద్యోగులకు అన్యాయం తీవ్రంగా చేయడమేనని వారు విమర్శించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ప్రసాద్ నాయకులు కృష్ణారెడ్డి, పుష్పరాజ్, రవి, రాజేష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 1న భూ బాధితుల బహిరంగ సభ: సిపిఐ



కలసపాడు మేజర్ న్యూస్ : భూ సమస్యల పరిష్కార వేదికగా బద్వేల్ లో జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలని కలసపాడు సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్ సహాయ కార్యదర్శి నారాయణ వారి బృందంతో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఏ గ్రామంలో చూసినా భూ సమస్యలు ఎక్కువ అవ్వడంతో ఈ సమస్యలు ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరగకుండా చూడాలని నేటి పాలక ప్రభుత్వం టిడిపికి జిల్లా నుండి రాష్ట్రవ్యాప్తంగా ముఖ్య మంత్రి చంద్ర బాబుకు విన్నత పత్రాలు సమర్పించి ఆ సమస్యలు పరిష్కారం కోసం అక్టోబర్ 1వ తేదీన బద్వేల్లో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సభకు కలసపాడు మండలం మొదలుకొని అట్లూరు మం దలం వరకు సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు అర్జీలు స్వీకరించి సిపిఐ రాష్ట్ర నాయకత్వం రామకృష్ణకు, గుజ్జుల ఓబులేసు, గుజ్జుల ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి గాలిచంద్రకు సమస్యల వినతి పత్రాలు అందించి ఆ సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ నియోజక ఏరి యా సమితి పేదలకు అండగా ఉంటుందని నియోజకవర్గం లోని ప్రజ లందరికీ తెలియజేస్తూ అధిక సంఖ్యలో ప్రజలందరూ పాల్గొని విజయ వంతం చేయాలని మండల సమితిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి ఐ మండల నాయకులు చిన్నప్ప, రాములు, హరిత, పద్మ, రజిత, గీతాంజలి, తదితరులు పాల్గొన్నారు.

# బచ్చల పుల్లయ్యను డైరెక్టర్‌గా నియమించడం దారుణం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ రూరల్: స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట కృష్ణ యాదవ్ జిల్లా కన్వీనర్ మాదాసు మురళి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కడప జిల్లాలో నే బీసీలలో మంచి గుర్తింపు, మాజీ ఎమ్మెల్సీ, కాలేజ్ ప్రిన్సిపల్ తెలుగుదేశం పార్టీతో పాటు కూటమికి అహ ర్నిశలు కృషి చేసినటువంటి బచ్చల పుల్లయ్య ను కేవలం డైరెక్టర్ గా కేటా యించడం చాలా దారుణం అన్నారు. గత ప్రభుత్వం కడప జిల్లా లో బీసీ ల పై ఎన్ని కేసులు పెట్టిన లెక్క చేయకుండా కూటమికి గెలుపు కొరకు పోరాడి అత్యధిక స్థానాలను సాధించడంలో కీలక పాత్ర పోసించిన బి. సి ల పై ను చిన్నచూపు చూడడము ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల ముందు మొత్తం బీసీలే మా వెన్నెముక అని చెప్పినటువంటి ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు పదవిలోకి వచ్చాక బీసీలకు తగిన గుర్తింపు గల పదవులను వారికే కేటాయించే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరుపున కోరుతున్నామన్నారు. ఇప్పటికై న చంద్రబాబు నాయుడు పునః పరిశీలించుకుని బచ్చల పుల్లయ్య గారికి చైర్మ న్ పదవి కేటాయించాలని బీసీలకు అత్యున్నత ప్రాధాన్యత గల పదవులను కేటాయించాలని ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రొద్దుటూరు శాసనసభ్యుడు నంద్యాల వరదరాజు రెడ్డి గారు ప్రధాన పదవులపై బీసీలకే కేటాయించాలని ముఖ్యమంత్రి గారికి లేఖ రాయాలని విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల శ్రీనివాసాచార్య జిల్లా కార్యదర్శి కాలే దేవానంద్, సుబ్బరాజు, వడ్డే బాల పెద్దయ్య, గాండ్ల సాధికారక కమిటీ రాష్ట్ర సభ్యులు జి చిన్న పుల్లయ్య, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, రఘు తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ కలలను సాకారం చేద్దాం

## మిట్స్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.కమల్ బాషా





కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం విద్యార్థులు కళాశాలలో పరిసరాల పరిశుభ్రతతో పాటు కళాశాలలోని చెత్తను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.కమల్ బాషా మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి మరింత ఊపునిస్తూ పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ 'స్వచ్ఛత హీసేవ ఉద్య మా'నికి శ్రీకారం చుట్టారనారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత ఉద్య మంలో భాగం పంచుకోవాలని, ప్రతి గ్రామం, వీధి, పట్టణం, పరిసరాలు అంతటా స్వచ్ఛతను పాటించాలని మనమంతా కలిసి బాపుకలలను సాకారం చేద్దామని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పరిసరాల శుభత్ర లేకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండటం సాధ్యం కాదని,స్వచ్ఛ భారత్ ఉద్యమాన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లడం ద్వారా రోగాల వ్యాప్తిని అరికట్టవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ రాజేష్ పాల్గొన్నారు.

# వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

## ఆదిత్య కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి వెల్లడి




మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఒంటిమిట్ట పల్లె నందు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల చుట్టుపక్కల చెత్తను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి తద్వారా రోగాల బారినపడకుండా చూడాలని సూచించారు.అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతిని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం 2017 నుండి స్వచ్ఛభారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఇందులో భాగంగా ఈ ఏడాది సంస్కార్ స్వచ్ఛత,స్వభావ్ స్వచ్ఛతను నిర్వహిస్తోందన్నారు.ఇందులో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.అరుణ్ కుమార్ రెడ్డి,అధ్యాపకులు ఈశ్వర్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ కు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి సిపిఐ



రామాపురంమేజర్ న్యూస్ : అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్ధిగాల్ల శ్రీనివాసులు అన్నారు ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరుల తో మాట్లాడుతూ గోపగుడిపల్లి గ్రామ పరిధిలో శ్రీనిధి కంకర్స్ ఆక్రమ మైనింగ్ పాల్పడుతుందని నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాలను ఉపయోగించి కొండలు గుట్టలు సైతం పేలుడు పదార్థాలను ఉపయోగించి కోట్ల విలువ చేసే సహజ సంపదను కొల్లగడుతూ వేలకోట్లు రూపాయలు సొమ్ము చేసుకుంటు న్నారని ఆయన అన్నారు దాదాపు మూడు గ్రామాల ప్రజలను గొర్రెలు మేకలు, పశువులు అడవిలో నివసించే పక్షులు పేలుడు పదార్థాల నీరు త్రాగడం వల్ల మూగజీవాలు మరణిస్తున్నాయని మానవాళికి ఇబ్బందిని కలిగించే అనుమతు లను రద్దు చేయాలని సిపిఐ ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధమవుతుందని ఆయన తెలిపారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేయానిపక్షంలో ఆందోళన చేపడుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సురేంద్ర పాల్గొన్నారు

# 20వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం

## - హాజరైన ఎమ్మెల్యే జహా,టిడిపి రాష్ట్ర కార్యదర్శి శివరాం ప్రతాప్
## - అపూర్వస్వాగతం పలికిన కౌన్సిలర్ తులసి రామకృష్ణ




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని 20 వార్డు నందు పండుగ వాతావరణంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ పచ్చిపాల తులసి,టిడిపి సీనియర్ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,టిడిపి రాష్ట్ర కార్యదర్శి మదనపల్లి నియోజకవర్గం పరిశీలకులు గాజుల శివరాం ప్రతాప్ హాజరయ్యారు.ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి స్టిక్కర్లను అంటించారు. అనంతరం త్యాగరాజ వీధిలోని వాటర్ ప్లాంట్ వద్ద టిడిపి జెండాను ఆవిష్కరించారు. ముందుగా వారికి తులసి రామకృష్ణ, వార్డులోని మహిళలు హారతులిచ్చి, పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన వంద రోజుల పాలనను అద్భుతంగా చేశారని, ఏపీలో నిర్వీరమైన ఆర్థిక వ్యవస్థను తాజ్ గాడిన పెట్టి, ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని కొనియాడారు. ఈలోపు భారీ తుఫాన్ కారణంగా వరదలు సంభవిస్తే ఎంతో సమర్ధవంతంగా పనిచేసి నిత్యవసర వస్తువులు,ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారన్నారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల శివరాం ప్రతాప్ మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు,మదనపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా సమర్ధవంతంగా పనిచేస్తున్నారన్నారు. షాజహాన్ బాషా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి, వారి శ్రేయస్సుకోసం పరితపిస్తున్నారని కొని యాడారు. కూటమి వందరోజుల పాలనకు ప్రజలు వంద మార్కులు వేశారని తెలిపారు. కార్యక్రమంలో వార్డు పరిధిలోని టిడిపి నాయకులు తాజ్ బాషా, ఆర్.కృష్ణమూర్తి, ముద్దు, కిరణ్, మురళి, రంగా, వెంకటేష్, రమణ, ఇడ్లి రాజు, ఫ్యాన్సీ కృష్ణమూర్తి, శీనా, ఆంజి, శంకర, కార్తీక్, సుబ్బరాజు, తారక, గుర్రప్ప నాయుడు, రామ్మూర్తినాయుడు, డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, ఎస్.ఏ.మస్తాన్, ఎస్.ఎం.రఫీ, పఠాన్ ఖాదర్ ఖాన్, నాగార్జునబాబు, ప్రభాకర్, బావాజాన్, జేసీబి మధుసూదన్ రెడ్డి, జేసిబీ వేణు, దుబ్బిగాళ్ల భాస్కర్, చంద్రశేఖర్, దాదు ఖాన్, సంగం రమేష్, మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మి, రాధమ్మ, శ్యామలమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వయోవృద్ధులను గౌరవించడం మన కర్తవ్యం

## - ఐసీఐసీఐ బ్యాంకు ఆధ్వర్యంలో ఘనసన్మానం



మదనపల్లె, మేజర్ న్యూస్ : ఐసిఐసిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మదనపల్లె పట్టణంలోని ఆర్.ఆర్.ఫంక్షన్ హాల్ నందు బ్యాంకు జిల్లా మేనేజర్,బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ బ్యాంకు అధికారులు సిబ్బంది సంయుక్తంగా సీనియర్ సిటిజన్లకు, ఆఫీసర్స్ క్లబ్ సభ్యులను సన్మానించారు. బ్యాంకులో వయో వృద్ధులు నిర్వహించే ఆన్ లైన్ లావాదేవిల విషయంలో చాలా అప్రమత్తంగా వుండాలని మరియు సైబర్ క్రైమ్ నుండి రక్షణపైన అవగాహన కల్పించడం జరిగింది. సీనియర్ సిటీజన్స్ విషయంలో ఐసిఐసిఐ బ్యాంక్ ప్రత్యేకంగా వారికీ సేవలు అందిస్తుందని స్పష్టం చేశారు.సీనియర్ సిటీజన్స్ తమ బ్యాంకు ఖాతాలను యదావిధిగా కొనసాగించాలని కోరారు. ఐసిఐసిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్లు ఎన్.ముని గోపాల కృష్ణ, మునిరత్న మయ్య,శ్రీనివాసులు,జగన్ మోహన్, కృష్ణమూర్తి శకుంతలమ్మ, వసంత, ఉస్మాన్ సాహెబ్,గొల్లపూడి తిరుపతిరావు టి.ఎస్.ఏ కృష్ణమూర్తి ఆఫీసర్స్‌క్లబ్ సభ్యులను శాలువ, పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఎన్.మునిగోపాల కృష్ణ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లను సమావేశానికి ఆహ్వానించి సన్మానించడం పట్ల బ్యాంకు అధికారులకు ధన్యవాద ములు తెలిపారు. బ్యాంకు లావాదేవిల విషయంలోను సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఎలా ఉండాలో అవగాహన కల్పించడం పట్ల నగదు వ్యవహారాలపైన అప్రమత్తంగా ఉండటానికి చైతన్యపరచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# మదనపల్లె యూత్ కరాటే క్లబ్ చిన్నారుల సేవాగుణం

## - వరద బాధితులకు రూ.22 వేలు వితరణ
## - డిడిని ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు అందజేత



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏ.ఆర్.సురేష్,కరాటే చిన్నారుల చేతుల మీదుగా రూ.22,250 డిడి ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు అందజేయడం జరిగింది. చిన్నారులు దాచుకున్న పాకెట్ మనీ విజయవాడ వరదలతో సర్వం కోల్పోయిన భాదితులను ఆదుకోవడానికి ముందుకు రావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా కొనియాడారు.విద్యార్థులు కరాటేలో, చదువుల్లో ముందు వుండటంతో పాటు మానవత్వం చాటడం శుభపరిణామమన్నారు.యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏ.ఆర్ సురేష్,కరాటే ఇన్‌స్పెక్టర్లను, కరాటే విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఎమ్మెల్యే షాజహాన్ బాషా అభినందించారు. అనంతరం యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏ.ఆర్.సురేష్ మాట్లాడుతూ భాదితులను ఆదుకోవడానికి తనవంతు సాయం చేద్దామని ఇచ్చిన పిలుపుకు కరాటే విద్యార్థులు ముందుకు వచ్చి రూ.22,250 ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు.ఈ మొత్తాన్ని సీఎం రిలీఫ్ ఫండుకు డిడి రూపంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు అందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కరాటే బ్లాక్ బెట్స్ టీ.మహేశ్వర్, ఎస్.మొహమ్మద్ ఐమాన్, ఎస్.మోహిబుల్ రెహ్మాన్, ఎస్.కాలేషా, మస్తాన్, ఎస్.మహమ్మద్ ఉమర్,కరాటే విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజాశ్రేయస్సుకై పరితపిస్తున్న నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా

## టిడిపి నాయకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : ప్రజలు మెచ్చిన నాయకుడు ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా అని టిడిపి నాయకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి అన్నారు. గురువారం 20వ వార్డులో కౌన్సిలర్ తులసి, సీనియర్ నాయకులు రామకృష్ణ ఆచారిల ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జహా భాస్కరాచారిని ఆప్యాయంగా పలకరించారు. తెలుగుదేశం పార్టీ కార్య క్రమాల్లో పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. సమాజసేవ కార్య క్రమాల్లో ఇప్పటికే పేరు ప్రఖ్యాతులు గడించిన మీలాంటి వారి సేవలు పార్టీకి ఎంతో అవసరమని కోరారు. అనంతరం భాస్కరాచారి మాట్లాడుతూ నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా అని, ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గ మరింత అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో పాటు, ఇతర కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా తీసుకెళ్తామని తెలిపారు.

# పోలీస్ క్వాటర్స్ స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ



రామాపురంమేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎంఆర్సి కార్యాలయం సమీపంలో పోలీస్ క్వార్టర్స్ కు సంబంధించిన స్థలాన్ని గురువారం ఎస్ ఐ వెంకట సుధాకర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నల్లగుట్ట పల్లి గ్రామం పొలం నందు సర్వేనెంబర్ 593 /1లో 0.64 సెంట్లస్థలాన్ని పరిశీలించామన్నారు పోలీసులకు కేటా యించిన స్థలానికి కొందరు ఇటీవల ఆక్రమణ గురి చేస్తున్నారని తెలిసి తమకు కేటాయించిన స్థలంలో పెరిగిన కంపచెట్లు పిచ్చి మొక్కలు తొలగించి హద్దులను ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు నిధులు మంజూరు అయితే కోటర్స్‌ను నిర్మించుకుంటామని తెలిపారు

# స్వచ్ఛభారత్ నిరంతర ప్రక్రియ

## పోతు గుంట రమేష్‌నాయుడు



రాజంపేట ,మేజర్ న్యూస్ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా నేడు నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని నాగిరెడ్డిపల్లి పాఠశాలలో మొక్కలు నాటి అనంతరం స్వచ్ఛభారత పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి నాగిరెడ్డి పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ మనిషి జీవితంలో స్వచ్ఛభారత్ ఒక భాగంగా ఉండాలని నిత్యం మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్న ప్పుడే మనం ఆరోగ్యవంతులం అవుతామని ప్రతి ఒక్కరు తల్లి పేరుతో ఒక చెట్టు ను నాటి సంరక్షించాలని తద్వారా వాతావరణ సమతుల్యం ఏర్పడకుండా ఉంటుందని అన్నారు కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య పాఠశాల హెడ్మాస్టర్ బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతురాజు మస్తానయ్య మాట్లాడుతూ ప్రపంచం మెచ్చిన నాయకుడు నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని ఇలా పక్షం రోజులు ప్రజలకు ఉపయోగపడే సేవా కార్య క్రమాలు చేయడం మంచి పరిణామమని వారన్నారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పే పాపయ్య బిజెపి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు పవన్ కుమార్ పాల్గొన్నారు

# నియోజకవర్గ స్థాయి అండర్ 17 క్రీడ విజేతలు వీరే



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వేకోడూరు మండలంలోని డాల్ఫిన్డల్ పాఠశాలలో ఇటీవల నిర్వహించిన నియోజకవర్గస్థాయి అండర్ 17 బాలికలు, బాలురు క్రీడలలో విజేతలుగా నిలిచారని రైల్వే కోడూరు నియోజక వర్గ వైసీపీ నాయకులు పంజం సుకుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలికలలో శ్వేత, హాసిని బాలురులో దీక్షిత్, కార్తీక్ విజయవంతంగా గెలిచారని పం జం సుకుమార్ రెడ్డి పేర్కొన్నారు. అండర్ 14 చెస్ క్రీడలలో సన్నిహిత అభిషేక్‌రెడ్డి పోటీలలో డాల్ఫిన్డిల్ విద్యార్థులు క్రీడలలో విజయకేతనం ఎగరవేశారని సుకుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన బాలుర బాలికలకు అభినందనలు తెలియజేస్తూ ఇదే విధానాన్ని రాబోయే రోజుల్లో కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల హెడ్మాస్టర్ బాలకుమార్, హైస్కూల్ ఇన్చార్జి చంగయ్య, పిఈటి మనోజ్ అభినందనలు తెలియజేశారు.

# మాజీ ఎంపీటీసీ మృతదేహానికి శ్రద్ధాంజలి



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు నాగభూషణం అనారోగ్యాల కారణవల్ల మృతి చెందిన విషయం తెలుసుకున్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని దశరథ నాయుడు ముస్లిం మైనారిటీ నేత డాక్టర్ వీరభద్రుడు గురువారం మృతి చెందిన నాగభూషణం పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కృషి కోసం నిరంతరం కష్టపడిన వ్యక్తి మాజీ ఎంపీటీసీ సభ్యులు నాగభూషణం చనిపోవడం జీర్ణించుకోలేక పోతున్నామని ఆయన తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని కీర్తి శేషులు మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఖలీల్ భాషా మంత్రిగా ఉన్నప్పుడు ప్రజల కోసం నిరంతరం కష్టపడుతూ వారి సమస్యలు పరిష్కరించాలని వారి కుటుంబానికి మనోధైర్యం భగవంతుడు ఇవ్వాలని ఆయన అన్నారు.

# ప్రతి ఒక్కరికి సహాయం చేయడమే మంచి ప్రభుత్వ లక్ష్యం

## ముక్కా రూపానంద రెడ్డి

రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి సహాయం చేయడంలో మంచి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి అన్నారు. గురువారం రైల్వేకోడూరు పట్టణంలోని స్థానిక రాజ్ కన్వెన్షన్ హాలు నందు మంచి ప్రభుత్వం ఉద్దేశంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఆయన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వరదలు ఆర్థిక సంక్షోభం ఎన్నో ఆటుపోట్లు ఎదురవుతున్న సందర్భంలో ఏకతాటిగా ఆంధ్రప్రదేశ్ ను సువర్ణ పాలనగా చూడాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపించడంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభంలో ఉండగా ఏకత్రాటిగా నారా చంద్రబాబు నాయుడు ఒక దృఢ సంకల్పంతో రాష్ట్రాన్ని నడిపించడంలో చంద్రబాబుకు చాటి రారని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఆంధ్రప్రదేశ్ లో పరిశ్రమల అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచేందుకు నారా చంద్రబాబు నాయుడు విశేష కృషి చేస్తున్నారని రూపానంద రెడ్డి అన్నారు. జనసేన ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ మాట్లాడుతూ సంక్షేమాన్ని రెండు కన్నులుగా ఏర్పాటు చేసి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు విశేష కృషి చేస్తున్నారని రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ సువర్ణ అధ్యాయంగా మిగిలిపోతుందని అరవ శ్రీధర్ అన్నారు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో మంచి ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని ఆయన అన్నారు. అనంతరం తల్లిదండ్రులు లేని చిన్నారులకు 50 వేల రూపాయల చెక్కును అందజేసి చిన్నారులకు చేయూతనిచ్చిన సందర్భంలో ముక్క రూపనంద రెడ్డి, ముక్కా వరలక్ష్మమ్మ, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, సాయి వికాస్ రెడ్డిను కోడూరు పట్టణంలో ఉమ్మడి పొలిటికల్ లీడర్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మడి నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, చెన్న రాజు పోడు మనీ, టిడిపి నాయకులు గడికోట సుబ్బరాయుడు, టి రమణారెడ్డి, ఎన్ఎస్ఆర్, రవికుమార్ రాజు, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి, కంచిరాజు రామరాజు, ఎంపీడీవో జాషువా, వెలుగు అధికారి రవికుమార్ రాజు, ఏపీఓ ఉమామహేశ్వరరావు, వ్యవసాయ అధికారులు కవిత, సుధాకర్, డిటి రెడ్డి ప్రసాద్ తో పాటు ఆర్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.



# తంబళ్లపల్లెలో ఘోరం..

### టీడీపీ నేతకు చెందిన ఆటోకు నిప్పు

### మంటల్లో పూర్తిగా కాలిపోయిన ఆటో

### ఇది వైసిపి వారి పనే..వారి నుంచి ప్రాణహాని ఉంది : బాధితుడు ఫిర్యాదు

### ఘటన స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించిన పోలీసులు



తంబళ్లపల్లి సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ తంబళ్లపల్లి మండలంలో బుధవారం అర్ధరాత్రి ఘోరం జరిగింది.మండలంలోని గోపిదిన్నె పంచాయతీ బళ్లాపురం వారిపల్లెకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, గోపిదిన్నె ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కే.వీరాంజనేయులుకు చెందిన ఆటోకు బుధవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టి కాల్చివేశారు.దీనిపై బాధితుడు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్న వివరాల మేరకు.. గోపిదిన్నె పంచాయతీ బళ్లాపురం పల్లెకు చెందిన టీడీపీ నేతకు గ్రామంలోని కొందరు వైసీపీ నాయకులకు మధ్య గత ఎన్నికల్లో విబేధాలొచ్చాయి.అప్పటి నుంచి గ్రామంలో ఏ శుభకార్యం జరిగినా వేరు వేరుగా చేసుకుంటున్నారు. వినాయక చవితి వేడుకల సందర్భం గా ఇరు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తాయి. పోలీసులను ఆశ్రయించి సమస్యను పరిష్క రించుకున్నారు. ఈ క్రమంలో బాధితుడు వీరాంజనేయులు తనకు గల ఆటో మార మ్మత్తులకు గురవడంతో బుధవారం రాత్రి గ్రామానికి ముందర గల ఖాళీ స్థలంలో ఉంచాడు. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో టమోటాలను మార్కెట్ తరలించేందుకు గ్రామంలోకి వచ్చిన వాహన డ్రైవర్ ఆటో మంటల్లో కాలిపోతుందడం గమనించి తనకు సమాచారం ఇచ్చాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.వెంటనే వెళ్లి చూడగా అప్పటికే ఆటో మంటల్లో పూర్తిగా కాలిపోయిన ఉందన్నారు.తనపై కక్షతో గ్రామానికి చెందిన కొందరు వైసీపీ నాయకులు తన ఆటోకు నిప్పు పెట్టి కాల్చివేశారని విచారణ చేసి ఆటోను కాల్చివేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ లోకేష్ రెడ్డికి పిర్యాదు చేశారు. వారితో తనకు ప్రాణ హాని ఉందని రక్షణ కల్పించాలని కోరారు. ఎస్ఐ లోకేష్‌రెడ్డి సిబ్బందితో కలసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. వీరాంజ నేయులు ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. త్వరలోనే నిందుతులను పట్టుకుని అరెస్టు చేస్తామని ఎస్ఐ చెప్పారు. పల్లెలు, గ్రామాల్లో రాజకీయ విభేదాలు పెట్టు కుని వర్గాలుగా విడిపోయి గొడవలు పడడం మంచిది కాద న్నారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. కలసికట్టుగా ఉండాలని సూచించారు.

# ఫెడరల్ బ్యాంకు బ్రాంచ్ ప్రారంభం



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రాజంపేట పట్టణం రైల్వే స్టేషన్ రోడ్ లో నూతనంగా ఫెడరల్ బ్యాంకు బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తిరుపతి ఫెడరల్ బ్యాంక్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ స్వాతి ప్రియ, రాజంపేట బ్రాంచ్ మేనేజర్ వేమిరెడ్డి తేజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా డాక్టర్ జీఎన్ నాయుడు, కృష్ణాస్ లైఫ్ హాస్పిటల్ జనరల్ సర్జన్ డాక్టర్ కృష్ణ మాలపాటి, కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ రిజిస్టర్ డి. ఈశ్వరయ్య పాల్గొని రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. అనంతరం నూతనంగా ప్రారంభించిన బ్యాంకులో ఖాతాదారులు, విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్‌నాయుడు, ఆదినారాయణ ఫెడరల్ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు సుండుపల్లె విద్యార్థులు



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లె మండల కేంద్రమైన సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయినట్లు ఫిజికల్ డైరెక్టర్ రాధారాణి తెలిపారు. గురువారం కడప జిల్లాలోని గండి గురుకుల పాఠశాలలో జరిగిన ఎస్‌జిఎఫ్ఐ అండర్ 14, అండర్ 17 బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల కోసం ఉమ్మడి కడప జిల్లా జట్టు ఎంపికలు నిర్వహించారు. సుండుపల్లె ఉన్నత పాఠశాల నుంచి అండర్ 17 బాలికల విభాగంలో ఎం వాణి, అండర్ 14 విభాగంలో సి గగన, అల్ఫిష, అఫీఫా, నవ్యలత సెలెక్టర్ల దృష్టినీ ఆకర్షించారు. దీంతో ఉమ్మడి కడప జిల్లా అండర్ 17, అండర్ 14విభాగాల సెలెక్టర్లు ఐదు మంది బాలికలను వుమ్మడి కడప జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు ప్రకటించారని సెలెక్షన్లకు బాలికలను తీసుకువెళ్ళిన పిడి రాధారాణి తెలిపారు.దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయన్న, ఉపాధ్యాయులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయిన బాలికలతో పాటు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లను అభినందించారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలి

## కడప నగర కమీషనర్ వై.ఓ. నందన్



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని కమిషనర్ కోరారు. కడప నగరంలో గురువారం ఆయన మార్నింగ్ విజిట్ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ వై.ఓ. నందన్ గారిలి ఆదేశాల మేరకు, కడప నగరపాలక సంస్థలోని అధికారులు, ఉద్యోగులు "స్వచ్ఛత హి సేవా" కార్యక్రమంలో భాగంగా వారి సెక్షన్ పరిసరాలను శుభ్రపరచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి సెక్షన్‌లో ఉన్న వారు, వారి కార్యాలయ పరిసరాలను శుభ్రపరచాలని కమీషనర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ గారు మాట్లాడుతూ, "మన నగరం పరిశుభ్రంగా ఉండడం ప్రతి ఒక్కరి బాధ్యత. పరిశుభ్రత మన ఆరోగ్యానికి, మన సమాజ అభివృద్ధికి కీలకమైనది. ప్రతి ఒక్కరు శ్రమించి, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వాములు కావాలి. మన కృషి, మన కడపను ఒక శుభ్రమైన, హరిత నగరంగా తీర్చిదిద్దుతుంది. మీ ప్రతి చర్య, ప్రతి అవగాహన నగరానికి ప్రేరణ!" అని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ విభాగం, రెవెన్యూ విభాగం, ఎస్టాబ్లిష్మెంట్ విభాగం, హెల్త్ విభాగం మరియు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, నగరపాలక సిబ్బంది అందరూ తమ తమ సీట్లు, పరిసరాలను శుభ్రపరచి, వ్యర్థాలను తీసివేయడం ద్వారా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. "సమూహంగా పనిచేస్తే, స్వచ్ఛత సాధ్యమే. ప్రతి వ్యక్తి కడపను పరిశుభ్రంగా ఉంచడం మనందరి లక్ష్యం కావాలి!"అని అధికారులు వెల్లడించారు.

# జిల్లా క్రీడా పోటీలకు ముద్దనూరు విద్యార్థులు



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు, జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు ముద్దనూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజబాబు, ఫిజికల్ డైరెక్టర్ మాధవరెడ్డి లు తెలిపారు.ఇక్కడి విద్యార్థులు జమ్మలమడుగులో జరిగిన జోనల్ స్థాయి పోటీలలో గెలుపొంది జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.జమ్మలమడుగు జోనస్థాయిలో జరిగిన హై జంప్ క్రీడలో అండర్ 14 బాలుర విభాగంలో మొదటి స్థానాన్ని ఓం తేజ మూడవ స్థానాన్ని గోపీచంద్ సాధించారని అలాగే ఇతర విభాగాలలోనూ ముద్దనూరు విద్యార్థులు జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు వివరించారు.ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ రామ్ కుమార్, తెలుగు ఉపాధ్యాయుడు అన్వర్ భాషలు పాల్గొనట్లు తెలిపారు.

# బాలగొండ గంగాధర్‌కు పర్యాటక ఎక్సలెన్స్ అవార్డు



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: నగరానికి చెందిన చరిత్ర అధ్యాప కులు బాలగొండ గంగాధర్‌కు 2024 సంవత్స రానికిగాను రాష్ట్ర పర్యాట కశాఖ ఎక్సలెన్స్ అవార్డును ప్రకటిం చింది. పర్యాటకంపై రాష్ట్ర స్థాయి లో ప్రస్తుత స్థితిగతులు, ఆర్థిక, సామాజిక ప్రభావం తదితర అంశాలపై ఆయన జాతీయ స్థాయిలో ప్రచురించిన పత్రాలు, పుస్తకాలకు ఈ బహుమతి లభించింది. గంగాధర్ జిల్లా పర్యాటక సంస్థలకు సుపరిచి తులు. సుబ్బిరెడ్డి డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకులుగా పనిచేశారు. అనంతరం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కూడా సేవలు అందించారు. దాదాపు ఐదేళ్లపాటు ప్రత్యేక అనుమతు లతో కళాశాలలో విద్యార్థులతో పర్యాటక విభాగాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన నగరంలో పలు పర్యాటక, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన స్ఫూర్తితో దాదాపు వంద మందికి పైగా యువతులు పర్యాటకరంగంపై నైపుణ్యం సాధించారు. ఈ అంశంలో నైపుణ్య అభివృద్ధి శిక్షణ కూడా పొందారు. గంగాధర్ ప్రస్తుతం వేంపల్లె డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్నారు.

# గ్రామ దత్తత కార్యక్రమం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల" వారు "గ్రామ దత్తత కార్యక్రమంలో" భాగంగా కళాశాల దత్తత గ్రామం అయిన బ్రాహ్మణపల్లిలో ఆహార కల్తీని సులభంగా ఎలా కనుగొనవచ్చో కళాశాల విద్యార్థులు గ్రామంలో 26 సెప్టెంబరు ప్రదర్శన చేసి చూపించారు. ఈ కార్యక్రమం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మార్గదర్శకత్వంలో జరుగుతున్నదని కళాశాల అధ్యాపకులు తెలిపారు. ఈ కార్యక్రమం కళాశాల గ్రామ దత్తత కార్యక్రమ చైర్మన్ డాక్టర్ ఎమ్. కీర్తి రెడ్డి, మెంబెర్ డాక్టర్ పి. జయమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు సి.హెచ్ పురుషోత్తమ రెడ్డి ఇతర పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు అతి సులువుగా పాలు, నెయ్యి, పసుపు, ఎండు మిర్చి కారం, ఉప్పు, మిర్యాలు, టీ పొడి మొదలగు ఇతర ఆహార పదార్థాల కల్తీని కనుగొనే వివిధ పద్ధతులు గ్రామంలో ప్రదర్శన చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుడు డాక్టర్ జాకిర్ బాషా పాల్గొన్నారు.

# జయవాడ వరద బాధితుల సహాయార్థం అంబేడ్కర్ గురుకుల విద్యార్థుల విరాళం




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా విజయవాడ పరిసర ప్రాంతంలో జరిగిన వరద నష్టానికి గాను ఆ ప్రాంత వరద బాధితుల సహాయార్థం బ్రహ్మంగారిమఠం మండలంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థులు మేము సైతం అంటూ ముందుకు వచ్చి వారు సేకరించిన పదివేల నూట ఇరవై రూపాయల విరాళాన్ని డిడి రూపంలో ఆంధ్రప్రదేశ్ సీఎం రిలీఫ్ ఫండ్ నిధికి వైయస్సార్ కడప జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి అధితి సింగ్ ఐఏఎస్ వారికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల ఆంగ్ల శాఖ అధ్యాపకులు హిదయతుల్లా ఆధ్వర్యంలో విద్యార్థులతో అధ్యాపక బృందంతో కలిసి డిడిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ విద్యార్థులలో ఇలాంటి సేవా దృక్పథం అలవాడినందుకు సేవ చేయాలనే గుణం వారిలో వచ్చినందుకు విద్యార్థులను అభినందించడం జరిగింది విద్యార్థులకు అండదండలగా ఉన్న కళాశాల అధ్యాపకులు హిదయతుల్లాను వారు అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మాభ మూర్తి, సుబ్బరామయ్య అధ్యాపకులు బసిరెడ్డి, శ్రీనివాసులు,బొల్లు రామ్మోహన్,ఆంధ్రప్రదేశ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పార్ట్ టైం అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గురురత్నం, అశోక్, సుభాన్, విద్యార్థులు ధర్మతేజ, నాగేంద్ర, మనోహర్, జస్వంత్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ముద్దాయిలకు జైలుశిక్ష విధింపు

## వివరాలు వెల్లడించిన సిఐ

వేంపల్లె, మేజర్‌న్యూస్: శిశువు మృతి చెందిన కేసుకు సంబంధించి ఇద్దరు ముద్దాయిలకు కోర్టు జైలుశిక్ష విధించినట్లు సిఐ సురేష్ రెడ్డి వివరాలు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే 2016 ఏడాదిలో మండల పరిధిలోని పాములూరు గుట్ట ప్రాంతంలో గుర్తు తెలియని 3 రోజుల మగ శిశువు మరణించాడని, అప్పటి పాములూరు విఆర్ఓ నందిమండలం సునీల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై మధుమల్లేశ్వర రెడ్డి కేసు నమోదు చేశారు. ఈ కేసును కోర్టు జడ్జి ఎల్.వెంకటేశ్వర రావు ముందు పబ్లిక్ ప్రాసిక్యూటర్(పిపి) కదిరున్నిషా వాదనలు విని పించారన్నారు. కేసు ముద్దాయిలైన బత్తిన మల్లేశ్వరికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ. 500 జరిమానా, అలాగే బత్తల చిన్నకు మూడేళ్ల జైలు శిక్ష, రూ. 1500 జరిమానా విధించారు.

# మరేళ్ల మడక గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



చక్రాయపేట, మేజర్‌న్యూస్: ఇది మంచి ప్రభుత్వం 100 రోజులు కార్యక్రమం ముగింపు సమావేశం పులివెందుల నియోజకవర్గం చక్రయపేట మండలంలోని మరేళ్లమడక గ్రామ సభలో పాల్గొన్న పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి, చక్రయపేట మండల టీడీపీ ఇంచార్జ్ మహేశ్వర రెడ్డి కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాల గురించి వివరించటం జరిగింది. పెన్షన్ రూ.3000ల నుంచి 4000 వేల రూపాయలు పెంచటం. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం 16000 వేల టీచర్ పోస్టులతో మెగా డిఎస్సీ వేయడం జరిగిందన్నారు. అన్న క్యాంటిన్లు పునఃప్రారంభం చేయడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో చక్రాయపేట మండల టీడీపీ ఇంచార్జ్ మహేశ్వర రెడ్డి, ఎన్‌డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం నగరంలోని రెండో వార్డు పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి శివ ప్రసాద్ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటడం, పెంచడం వలన, వాటిని రక్షించడం వలన మానవజాతి మనుగడ జరుగుతుందని తెలియజేశారు. ప్రతి మనిషి మొక్కను నాటితే చాలావరకు వాతావరణ కాలుష్యం తగ్గుతుందని, స్వచ్ఛమైన ప్రాణవాయువు మనుషులకు దొరుకుతుందని తద్వారా మనసులో మనకూడా సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలు వాటిని సంరక్షించాల్సిందిగా ఉపాధ్యాయులకు విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు, ప్రపంచ పర్యావరణ దినోత్సవ పురస్కరించుకొని శ్రీరాముల పేట కదిరి వారి పల్లె మాలేపాడు గ్రామాలలోని పాఠశాలలో కూడా ఈ కార్యక్రమం చేపట్టారు.

# 100 రోజులలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



కలసపాడు, మేజర్‌న్యూస్ : ఇది మంచి ప్రభుత్వంలో బాగంగా కలసపాడు మండలం సింగరాయపల్లె గ్రామంలో సచివాలయ సిబ్బంది తో కలసి తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు యంబడి కిరణ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి 100 రోజుల లో జరిగిన, మంచి గురించి వివరించటం జరిగింది. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలో ముఖ్యమంత్రిగా ప్రమాణము చేసి న వెంటనే పెరిగిన ఫించనుతో పాటు 3 నెలల బోనస్ కూడా కలిపి ఇవ్వడం దేశ చరిత్ర లోనే గర్వించదగ్గ విషయం అని అన్నారు. దీపావళి కి ఉచిత గ్యాస్ సిలెండర్లు కూడా ఇస్తామని, త్వరలో తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. అని యువ నాయకుడు ఎంబడి కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ సిద్దేశ్వర రెడ్డి పంచాయతీ కార్యదర్శి పాండు మహిళా పోలీస్ గ్రామ ప్రజలు ఓసూరి జోజప్ప, ఓసూరి ఆనందరావు, మైలా ఆంద్రూ, ఓసూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


## రాజుపాలెం సచివాలయం లో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం




కలసపాడు, మేజర్‌న్యూస్: రాజుపాలెం గ్రామ సచివాలయం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 100 రోజుల పాలన గురించి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం రాజుపాలెం సచివాలయంలో మండల నాయకుడు పామూరు బాల్రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకుడు పామూరు బాలిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మానిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేసే దమ్మున్న నాయకుడని, ముఖ్య మంత్రిగా ప్రమాణము చేసిన వెంటనే మొదటి సంతకం ఫింఛను పెంచుటకు చేసి మొదటి నెలలోనే పెంచిన ఫిం ఛనును సచివాలయ సిబ్బందిచే 1వ తారీఖునే వంద శాతం పంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అవ్వతాతల ము ఖంలో ఆనందం చూసి నాకు ఎంతో సంతోషమయ్యిందని కొనియాడారు. టిడిపి నాయకులు అన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం ద్వారా మిమ్ములను కలుసు కోవడం ఎంతో ఆనందం గా ఉంది అన్నారు. తద్వారా గ్రామస్థులు ఇచ్చిన పిర్యాదు లు స్వీకరించి త్వరితగతిన పరిస్కరిస్తామని చెప్పారు. కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ నాయకులు మండల నాయకుడు పామూరు బాల్రెడ్డి అన్నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిడిఓ శ్రీధర్, పోలీస్ సిబ్బంది సచివాలయ సిబ్బంది డ్వాక్రా సభ్యులు గ్రామపంచాయతీ టిడిపి నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## సీఎం రిలీఫ్ ఫండ్‌కు మూడు లక్షలు విరాళం

### సానే రాహుల్ మేన మామ అంగల్లు శెట్టి హరినాథ్



చక్రాయపేట. మేజర్‌న్యూస్ : విజయవాడ లోని రాష్ట్ర సచివాలయంలో విజయవాడ వరద బాధితులకు సహాయార్థం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసిన సానే రాహుల్ వారి మేనమామ మదనపల్లె అంగళ్లు శెట్టి హరినాథ్ మూడు లక్షల భారీ విరాళం సీఎం రిలీఫ్ ఫండ్ కు చెక్కునీ అలాగే అన్న క్యాంటిన్ కి ఒక చెక్కుని ఎన్టీఆర్ ట్రస్ట్‌కి ఒక చెక్కుని మొత్తం మూడు చెక్కులు అందజేశారు. అలాగే చంద్రబాబు స్నేహితుని వారి స్నేహం గురించి మాట్లాడుకున్నారు వారి తమ్ముడు అంగల్లు శెట్టి హరినాథ్ సానే రాహుల్ అక్క కూతురు రమ్య రాయల్ పి ఈ ఎస్ మెడికల్ కాలేజీ లో ఫీజు రాయితీ ఇచ్చినందుకు సీఎం కి కృతజ్ఞతలు తెలియచేశారు.

## స్వచ్ఛత-పరిశుభ్రత గురించి చిత్రలేఖనం



వేంపల్లె మేజర్‌న్యూస్: స్వచ్ఛత-పరిశుభ్రత గురించి చిత్రలేఖనం ద్వారా విధ్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని ప్రదర్శించారు. గురువారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విధ్యార్థులు వివిధ నమూనాల చిత్ర ప్రదర్శనలు చేశారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా విధ్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు వారితో చిత్రలేఖనం చేసినట్లు డ్రాయింగ్ మాస్టర్ వెంకట సురేష్ తెలిపారు. వీరి పట్ల హెచ్‌ఎం శివమునెమ్మ, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి, అభినందించారు.

# విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతపై దృష్టి సారించాలి

### పులివెందుల మున్సిపల్ కమిషనర్ డి.రాముడు




పులివెందుల మేజర్‌న్యూస్: సార్డ్స్ (సోషల్ యాక్టివిటీస్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ), గ్రామాలయ సంయుక్త ఆధ్వర్యంలో " డెటాల్ బనేగా స్వస్థ్ ఇండియా" ప్రాజెక్ట్‌లో భాగంగా పులివెందులలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ( అహోబిలపురం మెయిన్) నందు ఏర్పాటు చేసిన "హైజిన్ కార్నర్"ను పులివెందుల మున్సిపల్ కమిషనర్ డి. రాముడు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ సంధర్భంగా మున్సిపల్ కమిషనర్ డి.రాముడు మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా సార్డ్స్ ఎన్జీఓ ఆధ్వర్యంలో హైజిన్ కార్నర్ ఏర్పాటు చేయడం చాలా సంతోషించదగ్గ విషయం అని, ప్రతీ రోజూ భోజనానికి ముందు, టాయిలెట్ కి తర్వాత సబ్బుతో చేతులు కాళ్ళు శుభ్రం చేసుకోవాలి. చేతులు శుభ్ర పరచే ఏడు రకాల విధానాలు తెలియసేశారు. ప్రతీ ఒక్కరూ పాఠశాలను తమ పాఠశాలగా భావించి విద్యార్థులను తమ పిల్లలుగా భావించాలని, వారి ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుపుతుండాలనీ, పాఠశాలలలో స్వచ్ఛతా కార్యక్రమం నిరంతరం అమలయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసుల రెడ్డి, డిబిఎస్ఐ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విష్ణువర్ధన్, వాలంటీర్‌లు రహమతున్నీష, ఈశ్వరయ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత


### ఎస్.పి. వి.హర్షవర్ధన్ రాజు




కడప క్రైం, మేజర్‌న్యూస్: మహిళా పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాలలోని మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు సూచించారు. గురువారం సాయంత్రం స్థానిక ఉమేష్ చంద్ర కల్యాణమండపంలో మూడు రోజులుగా విజయవాడ మణిపాల్ హాస్పిటల్స్ సహకారంతో ఏర్పాటు చేసిన రొమ్ము,గర్భాశయ క్యాన్సర్ ఉచిత స్క్రీనింగ్ పరీక్షల ముగింపు కార్యక్రమానికి జిల్లా ఎస్.పి గారు ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. క్యాంప్ ఏర్పాటుకు సహకరించిన మణిపాల్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా.సుధాకర్ కంటిపూడికి, రేడియేషనల్ ఆంకాలజిస్ట్ స్పెషలిస్ట్ వైద్యులు డా. శ్రీదివ్య, రామ్ చక్రవర్తి, సిబ్బందికి, విజయవంతమయ్యేలా చేసిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్.పి అభినందించారు. క్యాంప్ ఏర్పాటుకు, విజయవంతమయ్యేలా కృషి చేసిన ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.వి కృష్ణారావు గారిని, అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్ బాబుని, పోలీస్ సంక్షేమ ఆస్పత్రి వైద్యురాలు డా.మేరీ సుజాత, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, మహిళా ఎస్.ఐలు పావని, నస్రీన్, మహిళా కానిస్టేబుళ్లు లక్ష్మీదేవి, మాధవీ లత, కృష్ణవేణిలను జిల్లా ఎస్.పి అభినందించారు. క్యాంప్ నిర్వహణకు సహకరించిన మణిపాల్ ఆస్పత్రి సిబ్బందికి ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు జ్ఞాపికలు అందచేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) శ్రీ కె.ప్రకాష్ బాబు గారు, అదనపు ఎస్.పి (ఏ.ఆర్) శ్రీ ఎస్.ఎస్.వి కృష్ణారావు గారు, పోలీస్ సంక్షేమ ఆస్పత్రి వైద్యులు డా. మేరీ సుజాత, ఏ.ఆర్ డి.ఎస్.పి మురళీధర్, ఆర్.ఐ లు ఆనంద్, టైటస్, వీరేష్, శ్రీశైల రెడ్డి, ఆర్.ఎస్.ఐ లు, మహిళా పోలీసు సిబ్బంది,హోమ్ గార్డులు, డి.పి.ఓ సిబ్బంది, వారి కుటుంబాలకు చెందిన మహిళలు ఉన్నారు.

# రాయలసీమపై చంద్రబాబు కక్ష సాధింపు మానుకోవాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్



కడప ఎడ్యుకేషన్.మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ జిల్లాలపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఇచ్చే ఎం ఎస్ ఎం ఈ సెంటర్ ను అమరావతికి తరలించే దుర్మార్గపు ఆలోచనలు విరమించుకోవాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు గురువారం వారు నగరం లో విలేకరులతో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాయలసీమ జిల్లాల నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు లభించే విధంగా కడప జిల్లా లోని కొప్పర్తి ని మెగా ఇండస్ట్రియల్ హబ్బుగా మార్చాలని ప్రయత్నించ డం జరిగిందన్నారు, 2024- 25 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం కొప్పర్తి అభివృద్ధికి బడ్జెట్ కూడా కేటాయించడం జరిగిందని చెప్పారు, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం రాయలసీమ ను అభివృద్ధి చేయకుండా ఇక్కడ ఉన్న ఎం ఎస్ ఎం ఈ సెంటర్ ను అమరావతికి తరలించడానికి ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. కడప జిల్లా పై మొండి వైఖరి అవలంభిస్తే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుం దని తెలిపారు దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 56 ద్వారా కొప్పర్తిలోని ఎంఎస్ఎం ఈ సెంటర్ను అమరావతికి తరలించాలనే దుర్మార్గపు ఆలోచనలు విరమించుకోవాలని హితవు పలికారు లేకుంటే రాయలసీమ జిల్లాల వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## కలెక్టర్ సుడిగాలి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)



పూర్తి స్థల వివరాలు, ఆసుపత్రిలోని పూర్తిస్థాయిలో సమస్యలు తనకు నివేదించాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్యను ఆదేశించారు. చిన్నారులకు సకాలంలో పౌష్టికాహారం అందించండి జిల్లా కలెక్టర్ తంబళ్లపల్లె లోని అంగన్వాడి సెంటర్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించి సెంటర్ నిర్వహణపై సంతృప్తి చెంది చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలు, మాత శిశువులకు ఇస్తున్న పోషకాలు, అందించే టీకాలపై ఆరా తీసి ప్రస్తుతం జరుగుతున్న మాసోత్సవాలు నిర్వహణ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాతా శిశు సంరక్షణలో మెరుగైన సేవలు అందించాలని సిడిపిఓ నాగవేణికి సూచించారు. రెవిన్యూ సిబ్బంది పై చిందులు తొక్కిన కలెక్టర్ తంబళ్లపల్లి తాసిల్దార్ కార్యాలయంలో కలెక్టర్ రెవిన్యూ, మండల పరిషత్ అధికారులతో సమీక్షించారు. మండలంలో ఫ్రీ ఓల్డ్ భూముల గుర్తింపు, పి జి ఆర్ ఎస్, ఎస్ ఎల్ ఏ భూముల గుర్తింపు, రైతుల పంటల సాగు వివరాలు, స్వచ్ఛతాహి సేవ,ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల నిర్వహణపై ఆరాతీశారు. రెవెన్యూ సమస్య లు పరిష్కారంలో పూర్తిగా వెనుకబడినట్లు గుర్తించి కలెక్టర్ తాసిల్దార్ తో పాటు రెవెన్యూ సిబ్బంది పై ఆగ్రహంతో చిందులు తొక్కారు. రైతులకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో ఇంత నిర్లక్ష్యమా అంటూ ఆగ్రహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, అంగన్వాడి సూపర్వైజర్లు, మండల స్థాయి అధికారులు, వీఆర్వోలు, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో సూచిక బోర్డు ఏర్పాటు చేయాలి




కేవిపల్లి మేజర్ న్యూస్ కె.విపల్లి మండలంలో ప్రభుత్వ భూములు యదేచ్ఛగా కబ్జాలకు గురైతున్నాయని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ అన్నారు ఆయన కె.వి పల్లి మండలంలో ఎమ్మెల్యే పర్యటనకు వచ్చిన సందర్భంగా స్థానిక లిఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని కలిసి గత తాసి ల్దార్ నరసింహులుని సస్పెండ్ చేయాలని కోరడం జరిగిందని ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వెంక టేష్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో రెవిన్యూ అధికారులు సూచిక బోర్డు ఏర్పాటు చేయక పోవడం తోగార్నిమిట్ట గ్రామపంచాయతీతో పాటు కె.విపల్లి తితా వగుంటపల్లి మఠం పల్లి గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ భూములను యదేచ్ఛగా బడాబాబులు ఆక్రమించుకుని కొన్ని గ్రామాలలో కాంప్లెక్స్‌లు కట్టుకొని మిగిలిన గ్రామాలలో ప్రహరీ కంచులేసుకుని ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వం మాది అనే చందంగా వ్యవహరిస్తున్నారన్నారు. రెవెన్యూ అధికారులు సూచిక బోర్డు ప్రభుత్వ భూముల్లో ఏర్పాటు చేయక పోవడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. గత తహసిల్దార్ నరసింహులు తప్పిదం వల్లే దళితులు ఇబ్బందులు పాలయ్యారని వారు ఇల్లులు కట్టుకొని మోసపోయారన్నారు వారికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి పునరావాసం కింద పక్క ఇల్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నష్టపోయిన బాధితులు పాల్గొన్నారు.

# ఆక్రమణలను తొలగించి ప్రభుత్వానికి సహకరిద్దాం

## - మాజీ మున్సిపల్ చైర్మన్ ముజీబ్ హుస్సేన్ పిలుపు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని గాంధీ రోడ్డు నందు గల తన నివాసం ఉన్న స్థలంలో గతంలో మా సోదరులు కొంత మేర ఆర్అండ్.బి స్థలంలో నిర్మాణాలు చేపట్టినట్లు అధికారులు సూచించిన మేరకు తామే స్వచ్ఛందంగా తొలగించి ప్రభుత్వానికి సహకరిస్తున్నామని మాజీ మున్సిపల్ చైర్మన్ ముజీబ్ హుస్సేన్ స్పష్టం చేశారు. గురువారం తమ నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు, రాజకీయ ఒత్తిళ్లకు గురికాకుండా స్వతంత్ర నిర్ణయాలతో విధులు నిర్వహించాలని గుర్తు చేశారు. తమ పెద్దలు ఆర్ అండ్ బి స్థలంలో అక్రమంగా నిర్మించిన అక్రమాలను తానే స్వచ్ఛందంగా తొలగించి ప్రభుత్వానికి సహకరిస్తున్నానని తెలిపారు. గాంధీరోడ్డులో ప్రభుత్వ అధికారులు ఎవరి ప్రలోభాలకులోనుకాకుండా ఆర్అండ్బి స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని ముజీబ్ హుస్సేన్ డిమాండ్ చేశారు. ముజీబ్ హుస్సేన్ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అన్నమాచార్యలో పవర్ బిఐపై మూడు రోజుల వర్క్‌షాప్



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేట ఏఐ అండ్ డి ఎస్, సిఎస్సి(డిఎస్) బ్రాంచ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 26వ తేది నుంచి 28వ తేదివరకు డేటా విజ్వలైజేషన్ యూసింగ్ పవర్ బిఐ అనే అంశంపై మూడురోజుల వర్క్ షాప్‌ను విజయవంతంగా ప్రారంభించారు. ఈవర్క్ షాప్‌కు జె దుర్గ, మైక్రో సాఫ్ట్ సర్టిఫైడ్ ట్రైనర్, కె యశ్వంత్, ట్రైనర్, శ్రీ వెన్సీ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్, తిరుపతి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పవర్ బిఐ ఉపయోగాలపై వివరణాత్మక అవగాహన కల్పించారు. పవర్ బిఐ అనేది ఒక శక్తి వంతమైన డేటా విజ్వలైజేషన్ బిజినెస్ అనలటిక్స్ టూల్, ఇది సంస్థలకు వారి డేటాను విశ్లేషించడానికి, అవగాహన పొందడానికి నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడు తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవినారాయణ, అన్నమాచార్య యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్. మల్లికా ర్జునరావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ ఎఫైర్స్ డాక్టర్ ఎం.సుబ్బారావు, ఏఐఅండ్ డీఎస్ హెచ్ఓడీ డాక్టర్ పి. ఫణీంద్ర కుమార్‌రెడ్డి, కో-ఆర్డినేటర్ బి వెంకటేష్ గౌడ్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## మాజీ జెడ్పిటిసి రామచంద్ర



తంబల్లపల్లి సెప్టెంబర్ 26 మేజర్ న్యూస్ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తూందని మాజీ జెడ్పిటిసి రామచంద్ర పేర్కొన్నారు. గురువారం తంబల్లపల్లి మండల కేంద్రంలో ఇంచార్జి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు ఉలవలు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధికనిధులు ఖర్చు చేస్తూం దన్నారు. కార్యక్రమంలో వి.ఏ.ఏ మల్లీశ్వరి, మాజీ ఎంపిటిసి చలపతి నాయుడు, నియోజకవర్గ యువత ఉపాధ్యక్షుడు నర్సింహులు, మండలమహిళ అధ్యక్షురాలు రామలక్ష్మి పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన

## - పెద్దమండ్యం మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ




పెద్దమండ్యం, మేజర్ న్యూస్ : అభివృద్ధి, సంక్షేమానికి కూటమి వంద రోజుల పాలన నిదర్శనమని పెద్దమండ్యం మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ స్పష్టం చేశారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో వందరోజుల సంక్షేమ సంబరాలను నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం కేక్‌కట్ చేసి బాణాసంచా కాల్చి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిట్టా వెంకటరమణ మాట్లాడుతూ మన మంచి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీని వాసరావు యాదవ్ ఆదేశాల మేరకు పెద్దమండ్యం మండల కేంద్రంలో తెలుగు తమ్ముళ్లతో కలసి సంబరాలు చేసుకొవడం జరిగిందన్నారు. వందరోజుల పాలనతోనే చంద్రబాబునాయుడు దేశం దృష్టిని ఆకర్షించారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు హాజరయ్యారు. త్వరలోనే ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ అన్ని హామీలు పూర్తిస్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తుందని,ఇందులో ఎవరికీ అనుమానాలు అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్, పార్లమెం ట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డిరెడ్డి, మొలకలచెరువు మండల అధ్యక్షులు పాలగిరి సిద్ధ,మండల ఉపాధ్యక్షులు నారా శ్రీనివాసులు, మీడియా కోఆర్డినేటర్ మైసూర్ శ్రీనివాస్ యాదవ్, జిట్టా రమేష్, రఘునాథ్ యాదవ్, డి.వి.రమణ యాదవ్, భరత్, ఓబులేసుయాదవ్, భాస్కర్, పెదన్న, మహేష్ రెడ్డి, బాబాజాన్, ఖాదర్, చిన్నరెడ్డి, బాషా, ముత్తుకూరు మౌలా, జెసిబి సుధాకర్ నాయుడు, కేశవులు, వెంకటస్వామి, సుదర్శన్, బి.శంకర్ నారాయణ, అగ్రహారం జహీర్, నారాయణస్వామి నాయుడు, రామకృష్ణంరాజు, సుధాకర్ నాయుడు, చెన్నకేశవ, చెన్నకృష్ణ, ఆది, నాగమల్లప్ప, సుబ్బినాయుడు, భాస్కర్ నాయుడు, శంకర, రవి, తంబళ్ల శివన్న శ్రీనివాసులు, ప్రతాప్ నాయుడు, సోమశేఖర్ నాయుడు, దామోదర, ప్రతాప్, మల్లికార్జున, ప్రతాప్ నాయుడు, రవి, ఉమాశంకర, రెడ్డెప్ప, వెంకటాద్రి నాయుడు, బాబు, బసివి చంద్ర, బసివి శ్రీనివాసులు, సోము, విజయ్‌కుమార్, ఇమామ్ సాబ్, రసూల్ పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన వారికి ఘన సన్మానం



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో బదిలీపై వెళ్లిన వారు సబ్-రిజిస్టర్ ఎ.మహమ్మద్ అజీజ్, సీనియర్ అసిస్టెంట్ సి.సుబ్బా నరసయ్య, జూనియర్ అసిస్టెంట్ మస్తాన్, అటెండర్ అల్తాఫ్ లను ఘనంగా సన్మానించారు. ఈ నలుగురు సాధారణ బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుల్లంపేటల పనిచేయడం ఆనందంగా ఉందని, బదిలీపై వెళ్తున్నందుకు బాధగా ఉన్న మంచి వాతావరణంలో పని చేసేందుకు అవకాశం ఇచ్చిన సహచరులకు ధన్యవాదాలు.

# ఎమ్మెల్సీ కంచర్లని సన్మానించిన గోల్డెన్ వ్యాలీ చైర్మన్ రమణా రెడ్డి



కురబలకోట, మేజర్ న్యూస్ : చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛంతో సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, రాయలసీమ సెక్రటరీగా గోల్డెన్ వ్యాలీ రమణారెడ్డి వ్యవహరిస్తున్నారు. గురువారం తంబళ్ల పల్లె నియోజకవర్గంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ హాజరయ్యారు. ఇందులో భాగంగానే ఆయనను కలిసి సత్కరించుకోవడం జరిగిందన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమయం లో సన్నిహితంగా మెలిగి అందరి మన్ననలను పొందారు. కుప్పం ఎలక్షన్ ఇంచార్జిగా కంచర్ల శ్రీకాంత్ వ్యవహరించి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌కి అభిమానపాత్రులయ్యారని రమణారెడ్డి వెల్లడించారు.

# శివశంకర్‌ను కలిసిన శివప్రసాద్



రాజంపేట, మేజర్ న్యూస్ ఏపీ ఎమ్మెస్ ఎంఈ నూతన చైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకర్‌ని మర్యాద పూర్వకంగా విజయవాడ తాడేపల్లిలోని ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాయలసీమ జోన్ ఎన్నికల కన్వీనర్ చెంగారి శివ ప్రసాద్. ఆయన మాట్లాడుతూ దక్షిణాది అయోధ్య ఒంటి మిట్ట శ్రీ కొందండ రాముల వారి పవిత్ర మాల తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది. ఉమ్మడి కడప జిల్లా నిరుద్యోగుల, గల్ఫ్ వలస కార్మికుల సమస్యల పరిస్కారం కొరకు సూక్ష్మ, చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమల ధ్వారా ఉపాధి అవకాశాలు కలిపిస్తే బాగుంటుంది అని తమ్మిరెడ్డి శివశంకర్‌కి తెలియ జేయడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు చెంగారి శివప్రసాద్ తెలియ జేసారు.

# క్రీడల్లో సత్తా చాటిన చిట్వేల్ విద్యార్థులు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన నియోజక వర్గస్థాయి క్రీడా పోటీల లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల చిట్వేల్ నుంచి 8 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులలో చదువుతోపాటు వారిలో దాగివున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల, నియోజకవర్గ, జిల్లా రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా మండల స్థాయి నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులను నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేయగా గత మూడు రోజులుగా అనగా 23,24,25వ.తేదీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- చెన్నరాజుపోడు, ముక్కవారిపల్లి కోడూరు నందు నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం ద్వారా 8 మంది విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపిక కావడం జరిగింది. కోకో క్రీడకు సంబంధించి అండర్-14 మరియు అండర్-17 బాలికల విభాగాలలో బి.నందిని , ఆర్. వైష్ణవి, సి.హర్షిత, బాలుర విభాగంలో వివేక్ , అవినాష్ జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. అథ్లెటిక్ సంబంధించి 400 మీటర్స్ రన్నింగ్, లాంగ్ జంప్ అండర్ -14 బాలికల విభాగంలో యు. దీక్ష, ట్రిపుల్ జంప్ ,లాంగ్ జంప్ అండర్-17 బాలికల విభాగంలో సి. హర్షిత,కే.నవిత లు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఎక్కువ సంఖ్యలో తమ పాఠశాల విద్యా ర్థులు జిల్లాస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల కమిటీ చైర్మన్‌లు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు షబ్బీర్ అహ్మద్, వెంకట సుహాసినిని, వీరికి సహాయ సహకారాలు అందించిన చిన్నబాబు, రఫీను అభినందించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్, బి.దుర్గారాజు ,పి.రాజశేఖర్, పి. చంద్రయ్య, డి.శ్రీనివాసులు, టి .విశ్వనాథం ,యం.సుభాష్ చంద్రబోస్ పాఠశాల కమిటీ చైర్మన్ శివశంకర్ రాజు మొదలగువారు పాల్గొనడం జరిగింది.

# కురబలకోటలో కాకరేపుతున్న ఎరువుల ధరలు


### పట్టించుకోని వ్యవసాయాధికారులు



కురబలకోట మేజర్ న్యూస్ : కురబలకోట మండలంలోని ఎరువుల డీలర్లు అధిక ధరలకు ఎరువులు అమ్ముతున్నారు.యూరియా ను రెండురెట్ల అధికంగా రూ.470కి అమ్మడం విశేషంగా ఉంటుంది. ఈవిషయమై కొందరి రైతులు మండల వ్యవసాయాధికారికి పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.దీన్నిబట్టి చూస్తే వ్యవసాయాధికారి,ఎరువుల డీలర్లకు మధ్యనున్న మతలబు ఏమిటని ప్రశ్నిస్తున్నారు.మండలంలోని ఎరువుల దుకాణాలలో ఎరువులతో పాటు పురుగుమందులను కూడా అధికధరలకు అమ్ముతున్నారు.వ్యవసాయాధికారి తనికీలు నిర్వహించి వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంది అయితే రైతులే స్వయంగా పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అంటున్నారు.ఆరుకాలం కష్టించి పనిచేసే రైతుల పక్షాన ఉండాల్సిన వ్యవసాయాధికారి ఎరువుల షాపుదారులకే వత్తాసు పలుకుతున్నారంటే వారిచ్చే మామూళ్లా లేక వారిపై దయాదాక్షిణ్యాలా అర్థంకావడం లేదని రైతులు వాపోతున్నారు. ఎండనకా, వాననకా కష్టపడే రైతుల పక్షాన ఉండాల్సిన వ్యవసాయాధికారులు ఫ్యాన్ల కింద కూర్చుని లాభాలు ఆర్జిస్తున్న వారికే వత్తాసు పలకడం వింతగా ఉంటుంది.రైతులకోసం పనిచేసే వ్యవసాయాధికారులే రైతుల రక్తం పీల్చుకు తింటున్న ఎరువుల షాపుల డీలర్లకు వత్తాసు పలుకుతున్నారంటే కర్షకుల ఖర్మ వీరికి తగలక తప్పదని శాపనార్థాలు పెడుతున్నారు. ఏది ఏమైనా కురబలకోట మండలంలో యూరియానే రెట్టింపుధరలకు అమ్ముతున్నారంటే వ్యవసాయ అధికారుల పనితీరు ఎలాంటిదో అర్థమవు తుందం టున్నారు. డీలర్లనే నియంత్రించలేని వ్యవసాయాధికారులు రైతులకు పంటలపై సలహాలు నాసూచనలు ఏమిస్తారని నవ్వుకుంటున్నారు. వీరిపై పై అధికారులకు పిర్యాదు చేయనున్నట్లు పలువురు రైతులు అంటున్నారు.

# ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రుల దాతృత్వం అభినందనీయం

### ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.11,260లు విరాళం



తంబళ్లపల్లి, సెప్టెంబర్ 26: మేజర్ న్యూస్ విజయవాడ నందలి బుడమేరు వరద బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సహాయంగా తంబళ్లపల్లి ఏపీ మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తమ వంతు సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.11,260లను విరాళంగా అందజేయడం అభినందనీయ మని, వారి దాతృత్వాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. గురువారం తంబళ్లపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద తంబళ్లపల్లె ఏపీ మోడల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు విజయవాడ బుడమేరు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు రూ.11,260 లను కలెక్టర్కు అందజేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తోచిన సాయాన్ని అందించడం గొప్ప విషయమని... వారి దాతృత్వాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ త్యాగరాజు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యం

### క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలి ...క్రీడలలో మెరుగైన అవకాశాలు

### స్కూల్ గేమ్స్ అండర్ 19 సెక్రటరీ శారద





పుల్లంపేట,మేజర్ న్యూస్‌బీ పాఠశాల స్థాయిలో ప్రతిభను వెలికి తీసి జాతీయస్థాయి క్రీడాకారులుగా తయారు చేయడమే తమ లక్ష్యమని, ప్రతి క్రీడాకారుడు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎదగాలని, క్రీడలలో మెరుగైన అవకాశాలు ఉన్నాయని అండర్ 19 స్కూల్ గేమ్స్ సెక్రటరీ శారద తెలియజేశారు. గురువారం పుల్లంపేట మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్ నందు అండర్ 19 స్కూల్ గేమ్స్ క్రికెట్, సాఫ్ట్ బాల్, బేస్బాల్ బాల బాలికల కడప జిల్లా జట్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు 200 మంది క్రీడాకారులు ఎంపికల్లో హాజరయ్యారు. మూడు క్రీడ అంశాలలో బాల బాలికలను వేరువేరుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ శారద మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే భవిష్యత్తులో జాతీయ క్రీడాకారులుగా రాణించవచ్చని, ఇప్పటికే అనేకమంది గ్రామీణ క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగడానికి పాఠశాల స్థాయి కారణమని ఆమె తెలియజేశారు. జిల్లా జట్లకు ఎంపికైన వారు అత్యుత్తమ ప్రతిభ కనబరిస్తే రాష్ట్ర స్థాయికి, అటు తర్వాత దేశ స్థాయికి ప్రాతినిధ్యం వహించవచ్చని, క్రీడల్లో అద్భుత అవకాశాలు ఉన్నాయని, పెద్ద పెద్ద ఉద్యోగాలు కూడా సంపాదించవచ్చని ఆమె తెలియజేశారు. క్రీడాజట్లకు ఎంపికైన వారి కంటే ఎంపిక కాని వారు ఎందుకు ఎంపిక కాలేదు తెలుసుకొని సాధన చేస్తే భవిష్యత్తులో తిరుగులేని క్రీడాకారులుగా రాణించవచ్చని ఆమె తెలియజేశారు. ఎంపికైన సాఫ్ట్బాల్ జట్టులోని క్రీడాకారులు ఈనెల రెండవ తేదీన పశ్చిమగోదావరి పెదవేగిలో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొంటారని, బేస్ పాల్ క్రీడాకారులు గుంటూరులో జరిగే పోటీలలో పాల్గొంటారని, క్రికెట్ లో ఎంపికైన క్రీడాకారులు కృష్ణాజిల్లాలో జరిగే పోటీలలో పాల్గొంటారని ఆమె తెలియజేశారు. ఈసారి కడప జిల్లా జట్టు తరఫున అత్యుత్తమ జట్లను ఎంపిక చేసామని, తప్పనిసరిగా జరగబోయే టోర్నమెంట్లో మంచి ఫలితాలు సాధిస్తామని ఆమె తెలియజేశారు. ఈ ఎంపికలలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ లీలా శ్రీహరి, ఎంఈఓ చక్రధర్ రాజు, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ సుబ్బరాజు, అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ విజయ ప్రసాద్ రెడ్డి, పిడి అరుణకుమారి, రైల్వే కోడూరు జూనియర్ కాలేజ్ పిడి చంద్రమోహన్ రాజు, ఏపీ మోడల్ స్కూల్ పిడి నీలకంఠ, వ్యాయామ ఉపాధ్యాయులు అబ్దుల్లా, బాల శేఖర్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం - మరువలేని ప్రభుత్వం





లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని దొండ్ల వాగు కామ సముద్రం, రామనూతులపల్లి గ్రామాలలో గురువారం టిడిపి నాయకులు లింగాల మండల కన్వీనర్ యమ్మనూరు విశ్వ నాథరెడ్డి, దేవిరెడ్డి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో లింగాల మండల టిడిపి నాయకులు దేవి రెడ్డి సంజీవరెడ్డి మాట్లాడుతూ పులివెందుల టిడిపి ఇన్చార్జి మా రెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మేము 100 రోజుల పాలనలో ఇది మంచి ప్రభుత్వం అని ప్రతి పంచాయతీలో ఈ కార్యక్రమంలో నిర్వహించా మని ఆయన అన్నారు. అలాగే ఆయా గ్రామాలలో ప్రజల నుండి వారి సమస్యలు అడిగి తెలుసుకుని వారి సమస్యలు అర్జీల రూపంలో అధికారులకు తెలియజేసి వారి సమస్యలు పరిష్కరించేలా చూడాలని సంజీవరెడ్డి వారికి వివరించారు. అలాగే లింగాల మండల కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇంకా మునుముందు పథకాలు మరెన్నో అమలు చేస్తారని ఆయన అన్నారు. అలాగే ప్రతి ఇంటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా టిడిపి అభివృద్ధి పనుల గురించి వారికి వివరించామన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్ర మంలో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం అని ప్రతి ఇంటికి స్టిక్కరింగ్ లను గృహాల ఎదుట అంటించడంతో పాటు వారికి కరపత్రాలు అందించి వారికి 100 రోజుల పాలనలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లోకేశ్వరరావు, తాసిల్దార్ ఈశ్వరయ్య, పంచాయతీరాజ్ ఏఈ మనోహర్ రెడ్డి, ఎస్సై మధుసూదన్ రావు,లింగాల మండలంలోని అన్ని గ్రామాల టిడిపి నాయకులు, గ్రామ సచివాల సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరా ద్వారా నిఘా

### అర్బన్ సీఐ జీవన్ గంగానాథ్ బాబు

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : పులివెందుల ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో పోలీస్ డ్రోన్ కెమెరా ద్వారా పర్యవేక్షించి నిఘా పెంచడం జరుగుతోందని పులివెందుల అర్బన్ జీవన్ గంగనాథ్ బాబు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ పులివెందుల పట్టణ పరిధిలో ఈ మధ్య కాలంలో వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో అనుమానం ఉన్న ప్రతి ఒక్కరిని విచారించడం జరుగుతుందని, కొత్త వ్యక్తులు పట్టణ పరిధిలో తిరుగుతూ ఉంటే పోలీసుల వారికి సమాచారం అందించి సహకరించాలని , పట్టణ పరిధిలో ఎవరైనా వేరే ప్రాంతాలు వెళ్లేటప్పుడు పోలీసుల సమాచారం అందించాలని. దొంగతనాలు అరికట్టే భాగంలో భాగంగా డ్రోన్ కెమెరా ద్వారా



రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలియజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దుకాణాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు అమర్చుకోవాలి

## సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్



ఒంటిమిట్ట. మేజర్ న్యూస్ వ్యాపారస్తులు తప్పనిసరిగా తమ దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే జరిగే దొంగతనా లను నివారించవచ్చని గురువారం సాయంత్రం మండల కేంద్రమైన ఒంటిమిట్ట బస్టాండ్ లో ఉన్న పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన దుకాణదారుల సమావేశంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన వ్యాపారస్తులతో మాట్లాడుతూ జరిగే పరిణామాల దృష్ట్యా ఆలోచిస్తే ఒంటిమిట్ట మండలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ముద్దాయిలను పట్టుకునేందుకు, సాక్షాదారాలను సేకరించేందుకు సీసీ కెమెరా లు పోలీసులకు అత్యంత ఆధారంగా నిలుస్తాయని వేగవంతంగా ముద్దాయి లను పట్టుకోవచ్చని దొంగతనాలు నివారించవచ్చున్నారు. కావున వ్యాపారస్తులు పోలీసులకు సహకరించి డబ్బు ఖర్చైనప్పటికీ సీసీ కెమెరాల వల్ల ఎంతో ఉపయోగ ఉంటుందని సీసీ కెమెరాలు వ్యాపారస్తులు దుకాణాల వద్ద అమర్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అధునాతన సీసీ కెమెరాలు మార్కెట్లోకి లభ్యమయ్యాయని దొంగతనానికి వచ్చిన దొంగలు దుకాణం ద్వారాలు తీసేందుకు ప్రయత్నించినప్పుడు సైరన్ మోగుతుందని ఆ విధంగా తమ సెల్లులో పొందుపరచుకోవచ్చున్నారు. అంతేకాకుండా రాత్రి వేళల్లో సైతం అప్పుడప్పుడు వ్యాపారస్తులు తమ దుకాణాల వద్ద తనిఖీ చేసుకుంటూ ఉండాలన్నారు. అవసరమైతే వ్యాపారస్తులందరూ కలుసుకుని వాచ్మెన్లను ఏర్పాటు చేసుకున్నట్లయితే దొంగతనాలు జరగవని ఆయన అభిప్రాయపడ్డాడు. జరిగిన దొంగతనాలన్నీ ఏ విధంగా జరిగాయో వాటిని కూడా పరిశీలిస్తున్నామని ముద్దా యిలు ఎప్పటికీ తప్పించుకోలేరని తప్పకుండా శిక్ష పడుతుందని వ్యాపారస్తులు ఎటువంటి ఆందోళనలకు గురి కావద్దని వ్యాపారస్తులకు ధైర్యం చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో స్థానిక పోలీసు సిబ్బంది వ్యాపారస్తులు ఉన్నారు.

# అపరిశుభ్రతను తొలగిస్తున్న అధికారులు




చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కార్యాలయాలు అక్కడ పనిచేస్తున్న ఉద్యోగస్తులకు దేవాలయాలతో సమానమని కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం తమ బాధ్యత అని వారు తెలియజేశారు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ ఉన్న కంప చెట్లను పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది ప్రభుత్వం ప్రవేశపెడుతున్న స్వచ్ఛ ఈ సేవా కార్యక్రమంలో భాగంగా కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది స్పందన పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎంపీడీవో కార్యాలయ వెనకవైపు పరిసరాలు అపరిశుభ్రత. ఎక్కువ ఉందని తక్షణమే స్వచ్ఛ హీ సేవా కార్యక్రమంలో భాగంగా నైనా తమ కార్యాలయ పరిసరాలైన పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# అంకితభావంతో పనిచేసే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా కితాబు



మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాసేవకు పరితపించే వ్యక్తి అని ఎమ్మెల్యే షాజహాన్ బాషా కితాబునిచ్చారు.గురువారం సిటిఎం-2 పంచాయతీ నందు ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేని టిడిపి సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,చల్లా నరసింహులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ గత వైకాపా పాలనలో రాష్ట్రం అన్నివిధాల వెనుక బడిపోయిందన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా పెన్షన్ల పెంపు, అన్నా క్యాంటీన్లు, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. మిగిలిన పథకాలను త్వరలోనే అమలు చేసి ప్రజలకు లబ్ధి చేకూరుస్తామన్నారు. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు రాయితీతో ఉలవలను అందజేశారు. ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల శివరాం ప్రతాప్, గుర్రప్ప నాయుడు, నాదెళ్ల విద్యాసాగర్, నాగార్జున బాబు, తహసిల్దార్ ఖాజాబీ, మండల వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్, ఎంపీడీవో భానుప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే చంద్రన్న లక్ష్యం

## మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు



వీరబల్లి, మేజర్ న్యూస్ రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మండల టిడిపి అధ్యక్షులు భాను గోపాల్ రాజు అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఓదివీడు పంచాయతీలోని ఓదివీడు కస్పా, గుర్రప్ప గారిపల్లి పంచాయతీ బెజవాడ హరిజనవాడ, ఎగువ, దిగువ కోనేటి వాండ్లపల్లి గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు విధానాలను, ప్రభుత్వ లక్ష్యాలను, వందరోజుల్లో మన రాష్ట్రానికి జరిగిన అభివృద్ధిని, సంక్షేమ పథకాల అమలు తీరును తెలియజేస్తూ ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను ప్రజలకు అంద జేశారు. అనంతరం మండల టీడీపీ అధ్యక్షులు భాను గోపాల్ రాజు మాట్లాడుతూ గత వైకాపా పాలనలో అరాచకం, విధ్వంసం రాజ్యమేలాయని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో సిఎం చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు దూసుకెళు తున్నట్లు చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసిన పథకాలు సక్రమంగా ప్రజలకు చేర్ విధంగా జాగ్రత్తలు చేపట్టి నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుబ్బరామరాజు, యూనిట్ ఇంచార్జ్ రెడ్డయ్య రాజు, గ్రామకమిటీ అధ్యక్షుడు వీరమృత నాయుడు, బూత్ ఇన్చార్యులు నాగప్ప నాయుడు, సిద్ది రాజు, సంజీవ బీసీ నాయకులు చలపతి, శ్రీనివాసులు, విష్ణు, రాజేంద్ర ఎస్సీ నాయకులు వెంకటరమణ, రెడ్డిశీను, భాస్కర్, రెడ్డయ్య, శంకర్ పాల్గొన్నారు.

# బిజెపిపై ఆరోపణలు తగవు

## జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాసరాజు



రాయచోటి, మేజర్ న్యూస్: రాయచోటి పట్టణం నందు అన్న మయ్య జిల్లా బిజెపీ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాస్ రాజు ఇటీవల రాజంపేట నందలూరు సభలో లక్ష్మీనారాయణ తెలుగుదేశం పార్టీకి చెందిన లక్ష్మీనారాయణ బిజెపిపై చేసిన ఆరోపణ లను ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి పొత్తులో భాగంగా కూటమి ప్రభుత్వం 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పొత్తు ధర్మం పాటిస్తూ బిజెపి పార్టీకి తగిన ప్రాధాన్యత సీట్లు కేటాయించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అంతర్గత కుమ్ములాట వల్ల రాజంపేటలో తెలుగుదేశం నాయకులు లక్ష్మీనారా యణ బిజెపి పైన ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాము అని తెలియజేశారు. మరో మారు ఇదే విధంగా బిజెపి పైన తగిన ఆరోపణలు చేస్తే రాబోయే కాలంలో తీవ్రమైన పరిణామాలు తప్ప వని హెచ్చరించారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమిపార్టీ సమన్వయంతో పని చేస్తూ సంక్షేమ ఫలాలు రాష్ట్ర ప్రజలందరికీ అందిస్తుందని ఈ విధంగా చిన్న స్థాయి నాయకులు బిజెపి పైన విమర్శలు చేయటం ఏమిటని ఆయన ప్రశ్ని ప్రశ్నించారు. నాయకుల మెప్పు పొందే దానికి ఇలాంటి చౌక్ బారు విమర్శలు బిజెపి పైన చేయడం తగదని హితోవు పలికారు..

## లక్ష్మీ నారాయణకి బిజెపిని విమర్శించే నైతిక విలువలు లేవు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: బీజేపీ యువ నాయకుడు ప్రశాంత్ రెడ్డి రాజంపేట టిడిపి నాయకుడు లక్ష్మీనారాయణ నందలూరులో జరిగిన ఇది మంచి ప్రభుత్వం సభలో బిజెపిపై చేసిన వాక్యాలను ఖండించారు. భారత దేశం లోనే 17 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం. 2024 జరిగిన ఎలక్షన్ లో 293 ఎంపీ స్థానాలు కైవసం చేసుకుంది భారతీయ జనతా పార్టీ.ఎలక్షన్ల ముందు ఆంధ్రప్రదేశ్లో భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకోవాలని ఎంతగానో ప్రయత్నించింది అదే టిడిపి లీడర్లు కాదా..బిజెపితో ఎప్పుడు పొత్తు ఖరారు చేసుకుందామా అని నరేంద్ర మోడీజీ అమిత్ షా గారి చుట్టూ ఢిల్లీ లో బిజెపి అధినాయకులు దగ్గర దైవ ప్రదక్షిణాలు తిరిగింది టిడిపి నాయకులు కాదా వాస్తవాలు తెలుసుకోండి లక్ష్మీనారాయణ బిజెపి ప్రభుత్వం మీద బురద చల్లితే ఖబడ్దార్ ఆంధ్ర ప్రదేశ్లో పొత్తులో బాగానే మీరు గెలిచింది గుర్తుపెట్టుకో ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు చూసే విధంగా సమర్ధవంతమైన పాలన అందిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వం భారతదేశ వైపు చూసే విధంగా సూపర్ పాలన అందిస్తున్నటువంటి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బీజేపీ పార్టీని విమర్శించే హక్కు స్థాయి గుర్తుంచుకొని మసులుకుంటే మంచిదని బిజెపి యువ నాయకులు ప్రశాంత్ హెచ్చరించారు

# స్వేచ్ఛా హీ సేవా తీరుపై విమర్శలు

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వేచ్ఛ హి సేవా కార్యక్రమాన్ని దాదాపు పక్షం రోజులకు పైనే నిర్వహిస్తుంటే చిట్వేలి మండల అధికారులు మరియు పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విషయంపై విమర్శలు వస్తున్నాయి సాక్షాత్తు మండల కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత అధికారుల పైన ఉంది చిట్వేలిలో మండల విద్యాశాఖ అధికారి,ఎంపీడీవో కార్యాలయ వెనుక భాగం అంబేద్కర్ సర్కిల్ ప్రదేశంలో అపరిశుభ్రతగా ఉంటే స్పందించాల్సిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు తక్షణమే జిల్లాస్థాయి ఉన్నత అధికారులు చిట్వేలి లో స్వేచ్ఛ సేవా కార్యక్రమం సమర్థవంతంగా మిగతా రోజులు అమలయ్యేటట్లు ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లె మేజర్ న్యూస్ పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లి మండలంలోని అనంతపురం గ్రామం నందు ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన శుభ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. గతంలో ఎవరు చేయని విధంగా కేవలం 100 రోజుల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తోందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా కేవలం వంద రోజుల కాలంలోనే ప్రజల సమస్యలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రెడ్డయ్య యాదవ్ మాజీ ఇండస్ట్రియల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మండల యువ నాయకుడు మాజీ ఎంపిటీసీ మదన్మోహన్ ఆరిపుల్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జయరాం బిజెపి అధ్యక్షుడు వెంకట్రామరాజ టిడిపి నాయకులు సుబ్బారెడ్డి మూగి వెంకటరమణ రామాంజనేయులు కాంట్రాక్టర్ పాపయ్య గురు స్వామి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఈద్గా స్థల వివాదాన్ని పరిష్కరించండి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఈద్గాస్తల వివాదాన్ని పరిష్కరించి కాంపౌండ్ కట్టించి సంరక్షించాలి ఉర్దూ స్కూల్ని అభివృద్ధి చేయాలి ముస్లిం షాది ఖానాని నిర్మించాలి ఆర్ఎస్ రోడ్డు నుండి జగడం పల్లి వీధికి సిసి రోడ్డు వేయాలి రైల్వే కోడూరులో ఉన్న ముస్లిం యువతకు స్కిన్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి నరసరావుపేట యందు ఏరు గట్టుకు రిటైనింగ్ వాల్ కట్టి ప్రజల ఆస్తులను సంరక్షించాలి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని తత్వరీగా పూర్తి చేయాలి టిడిపి మైనార్టీ నాయకురాలు మెహతాజ్ బేగం రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డికి వినతి పత్రం అందించి కోరారు సానుకూలంగా స్పందించిన టిడిపి ఇన్చార్జి రూపానంద రెడ్డి సమస్యను పరిష్కరించి దైవకార్యానికి ఎప్పుడూ ముందు ఉంటానని హామీ ఇచ్చారు

సూర్య www.suryaa.com
27 - 09 - 2024 శుక్రవారం

# ఆహార విజ్ఞాన శాస్త్ర - సాంకేతిక కళాశాలలో "స్వచ్ఛతా హీ సేవా"




పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల" లో "స్వచ్ఛతా హీ సేవా" లో భాగంగా 'పరిశుభ్రత' కార్యక్రమం గురువారం 26 సెప్టెంబరు కళాశాలలో నిర్వహించారు. కళాశాల జాతీయ సేవా పథకం రెండు యూనిట్ల విద్యార్థి వాలంటీర్లు కళాశాల పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు, కలుపు మొక్కలు మరియు ఇతర వ్యర్థాలను తొలగించి శుభ్రం చేసారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ , జాతీయ సేవా పథకము అధికారి డాక్టర్ జయమ్మ విద్యార్థి వాలంటీర్లతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకిర్ బాషా మరియు పి.డి డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పరిశుభ్రత - సంస్కార పరిశుభ్రతలో పాల్గొన్న లయోలా వాలంటీర్లు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణం లోని లయోలా డిగ్రీ కళాశాలలో లో యోగి వేమన విశ్వ విద్యాలయ యన్.యస్.యస్ ప్రోగ్రాం కో. ఆర్డినేటర్ డాక్టర్ వెంకట రామి రెడ్డి ఆదేశాల మేరకు కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ ఆంటోనీ స్వామి, ప్రిన్సిపల్ ఆమల్ అరోక్య రాజు, వైస్ ప్రిన్సిపాల్ వన చిన్నప్ప పులివెందుల పట్టణం లోని శ్రీ రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు , పట్టణ వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ప్రకృతి పరిశుభ్రత - సంస్కార పరిశుభ్రత అనే ఉద్దేశం లో శ్రమదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో దాదాపు యాభై మంది యన్.యస్.యస్ వాలంటీర్లు పాల్గొని దేవస్థాన ఆవరణం లో , పేరుకపోయిన చెత్త చెదారం అంతటా కూడా శుభ్రం చేశారు.పరిసర ప్రాంతాలలో పిచికారి చేశారు. అనంతరం గ్రామీణ ప్రాంతం అయిన నల్లపు రెడ్డి పల్లి గ్రామాన్ని సందర్శించి అక్కడ కూడా ఇదే నినాదం తో సగ గ్రామం పాటు శుభ్రపరిచారు. యూనివర్సిటీ ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమం లో తమ వంతు పాల్గొని శ్రమదానం చేసినందుకు వై.వి.యు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కళాశాల ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శ్రీమతి కళ్యాణి రెడ్డి ని, కళాశాల వాలంటీర్లను అభినందించారు. ఈ యొక్క కార్యక్రమం లో వాణిజ్య అధ్యాపకురాలు గంగా దేవి, విద్యార్థి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధురాలను హక్కున చేర్చుకున్న ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధ శరణాలయం



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని భారత్ క్లినిక్ దగ్గర మానసిక స్థితి సరిగలేని సోనాద్ అనే అనాధ వృదురాలు కింద పడి తలకి దెబ్బలు తగలడంతో భారత్ క్లినిక్ భాషవల్లి ప్రధమ చికిత్సలు అందించి పూల అంగడి హుస్సేన్ పీరా సహకారంతో తిప్పలూరు గ్రామంలో ఉన్న ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధాశ్రమం నాగేంద్రకు సమాచారం ఇవ్వగా వారు వెంటనే వచ్చి ఆ అనాధ వృద్ధురాలిని శరణాలయానికి తరలించారు. మండల పరిధిలో మానవత్వంతో సమాజసేవ ధ్యేయంతో ఎద్దుల నాగేంద్ర సమాచారం అందిన వెంటనే చేరుకొని అనాధ వృద్ధులకు ఆశ్రమం కల్పిస్తూ అనాధ మృతదేహాల అంతిమయాత్రలో నిర్వహిస్తూ ప్రజల మండలాలు పొందుతున్న ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధాశ్రమం కు ప్రజలు వారికి తోచిన సహాయ సహకారాలు అందించే నాగేంద్ర సేవలను సానిక ప్రజలు కొనియాడారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రక్తంలో హిమోగ్లోబిన్ పై అవగాహన కార్యక్రమం




పులివెందుల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వన్ అండ్ టు, అంకాలమ్మపేట ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ పి.ప్రత్యూష మరియు సచివాలయ సిబ్బంది కలసి కళాశాలలోని విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, అనంతరం విద్యార్థులకు రక్తంలోని హిమోగ్లోబిన్ మరియు న్యూట్రిషన్ అవసరతపై అవగాహన కల్పించారు. శరీరంలోని అన్ని అవయవాలకు ఆక్సిజన్ ను హిమోగ్లోబిన్ సరఫరా చేస్తుంది. వివిధ కారణాల వల్ల హిమోగ్లోబిన్ తగ్గిపోవడం మానవునికి ప్రాణాపాయంగా మారుతుంది. హిమోగ్లోబిన్ తగ్గితే రక్తహీనత సమస్య ఏర్పడి శరీరం విధులు నిర్వహించడం కష్టమవుతుంది కనుక మాంసకృతులతో పాటు ఐరన్ లభించే ఆపిల్, టమాట, కోడిగుడ్డు, చికెన్,సీ ఫుడ్, ఖర్జూరం, బాదం, బీన్స్, తృణధాన్యాలు,తోటకూర, పాలకూర, గోంగూర వంటి ఆకుకూరలు, పెరుగు తప్పనిసరిగా ఆహారంలో భాగంగా చేసుకుని భుజించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. సి. బాల నారాయణ, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్స్ డాక్టర్.యు. శ్రీనిత,ఎన్. శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్. కె విజయలక్ష్మి ,డా.యస్. సుగుణ, డాక్టర్. రాధిక,గంగిరెడ్డి, ఓబుళపతి, రెడ్డమ్మ ,వాణి, హేమ, ప్రవళిక అధ్యాపక. అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ఒత్తిడిని అందిగమించే ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షణ తరగతుల ముగింపు




కలసపాడు మేజర్ న్యూస్: అవధూత కాశి నాయన మండలంలో మంగళవారం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల నందు మేధా యోగా శిక్షణ మూడు రోజులు ఒత్తిడిని అధిగమించే శిక్షణ తరగతులు ముగిశాయని ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు తెలిపారు. బాల - బాలికలకు ఒత్తిడిని ఎలా అధిగమించాలనే ప్రక్రియను నేర్పించారు అలాగే పరమ పూజ్య శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ అందించిన సుదర్శన క్రియ నేర్పించి విద్యార్థులలో ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించారు. ఏకాగ్రత పెరగడానికి కాన్సన్ట్రేషన్ ప్రాణాయామము కమ్యూనికేషన్ లైఫ్ స్కిల్స్ వంద శాతం గురించి ఎలాంటి సమస్య వచ్చినా దాన్ని ఎలా ఎదుర్కోవాలి వీటితోపాటు ఉజ్జయిశ్వాస భస్త్రికా ప్రణాయామము ఎలాంటి భోజనం ఏఏ ఆహారాలు తీసుకుంటే మంచిది శరీరానికి నీరు ఎంత అవసరమో వాటి యొక్క వివరాలు కూడా తెలియజేయడం జరిగిందన్నారు 13 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయస్సు కలిగినటువంటి వారికి మేధా యోగా లీడర్ అంటే ఎట్లా ఉండాలి అనే అంశంపై చక్కగా విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ బెంగుళూరు ఆశ్రమం కు చెందిన చెలపాక సాయికిరణ్ పొట్ట వంశీ ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు నరసాపురం ఏపీ మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ చంద్ర వరి కుంట్ల కేజీబీవీ ప్రిన్సిపల్ మెర్సీ రాణి సంబంధిత రెండు స్కూళ్ల సిబ్బంది పాల్గొన్నారు.



# ఇది మంచి ప్రభుత్వం ప్రజలు మెచ్చిన ప్రభుత్వం

**100 రోజుల్లోనే అభివృద్ధికి అడుగులు**

**కడప పార్లమెంట్ బీసీ కార్యదర్శి ఇరగనబోయిన హరికృష్ణ యాదవ్**



వల్లూరు మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ప్రజలకు సంక్షేమం అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది, ప్రజల సంక్షేమమే ఆయన లక్ష్యంగా పనిచేస్తున్న కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అని కడప పార్లమెంట్ టిడిపి బీసీ కార్యదర్శి ఇరగనబోయిన హరికృష్ణ యాదవ్ అన్నారు, గురువారం వల్లూరు మండల పరిధిలోని కోట్లూరు పంచాయతీ బీచువారిపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం అని చెబుతూ కరపత్రాలు పంచిన కడప పార్లమెంట్ టీడీపీ బీసీ కార్యదర్శి ఇరగనబోయిన హరికృష్ణ యాదవ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెప్పిన మాట ప్రకారం నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ కి సంతకం చేసి ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం జరిగిందన్నారు, అలాగే పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు పున ప్రారంభం చేశారు అన్నారు, గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రజల ఆస్తులన్నీ దోచేయడానికి ప్లాన్ చేసిన జగన్ రెడ్డి, ఆరోజు మాట ఇచ్చిన చంద్రబాబు నాయుడు కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మీ ఆస్తులకు భద్రత కల్పిస్తానని చెప్పిన మాట ప్రకారం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారు, గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు సరైన టయానికిజీతం తీసుకోలేని పరిస్థితి, కానీ మన మంచి ప్రభుత్వంలో ఒకటో తారీఖునే జీతాలు వస్తున్నాయన్నారు, అందుకే ఇది మంచి ప్రభుత్వం, అవ్వ తాతలకు, వితంతువులకు, ఆరోగ్యం బాగాలేని వారికి అందరికీ చెప్పిన మాట ప్రకారం పెంచిన పెన్షన్ ఇంటికి వచ్చి ఇస్తున్నారు అందుకే ఇది మంచి ప్రభుత్వం అన్నారు, విజయవాడ నగరం వరదల్లో విలవిలలాడుతున్నపుడు పది రోజులపాటు నిద్రాహారాలు మాని ప్రజలకు నేనున్నానని ధైర్యం నింపి కాపాడుకుంటానని అక్కడే ఉండి వారి బాగోగులు చూసిన ఘనత చంద్రబాబుదేనన్నారు, అందుకే ఇది మంచి ప్రభుత్వం అన్నారు, ఇలా వంద రోజుల్లోనే ప్రజలకు చెప్పిన మాట ప్రకారం ఒకపక్క సంక్షేమం అందిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ఘనత మన ముఖ్యమంత్రి కేనన్నారు, కమలాపురం నియోజకవర్గంలో ప్రజలకు ఆపదొస్తే నేనున్నానంటూ ప్రతిక్షణం ప్రజల కష్టం నా కష్టమే నంటూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ ప్రజల బాగోగులు చూసుకుంటున్న ఘనత మన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిది అన్నారు, రైతులకు మంచి చేయాలనే లక్ష్యం మన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహారెడ్డిది అని అన్నారు, తండ్రికి తగ్గ తనయుడుగా రైతు అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి అంటూ నియోజకవర్గంలో రైతులకు మంచి చేస్తున్న మన ఎమ్మెల్యే అన్నారు, గ్రామంలోని ప్రజలకు ఏ కష్టం వచ్చినా మన ఎమ్మెల్యే అందుబాటులో ఉంటారని తెలిపారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ హరీష్, డిజిటల్ అసిస్టెంట్ ప్రదీప్, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేష్, డీలర్ దాసరి రామకృష్ణ, ఈరం రెడ్డి శ్రీనివాసులురెడ్డి, పొన్న నాగేంద్ర, మాజీ డీలర్ భాస్కర్, ఓబులేష్ యాదవ్, తెలిదల శివయ్య, తెలిదల బాలకృష్ణ, వనంపల్లి వెంకటరామయ్య, గ్రామంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు యువత తదితరులు పాల్గొన్నారు..

# స్వంత నిధులతో రోడ్డు బాగు చేయించిన కాలువపల్లె సర్పంచ్



గోపవరం, మేజర్‌న్యూస్: గోపవరం మండలం కాలు వపల్లె పంచాయతీ సర్పంచ్ తన సొంత నిధులతో కాలవపల్లె గానుగపెంట పోవు రోడ్డు వర్షం కారణంగా కొండపై నుండి వర్షపు నీరు వచ్చి కంప చెట్లు రోడ్డు ఆక్రమించడంతోరాకపోకలకు చాలా అంతరాయం ఏర్పడింది ఆ చుట్టు గ్రామాల ప్రజలు సర్పంచ్ పసుపులేటి శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లగావెంటనే స్పందించి జెసిబి సహాయంతో రాకపోకలు పునర్ధించడం రోడ్డుకి ఇరువైపులా పెరిగిన కంప చెట్లను తొలగించడం జరిగింది.

## జూనియర్ ఎన్టీఆర్ దేవర సినిమా రిలీజ్ సందర్భంగా అభిమానుల కోలాహలం



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగులో జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా రిలీజ్ సందర్భంగా అభిమానులు డ్రమ్స్ కేరింత ఆనందోత్సవాలతో దర్శించారు. జమ్మలమడుగులో ప్రతి చోట దేవర సినిమా వాల్పోస్టర్తో పాటు సినిమా థియేటర్ల దగ్గర టపాసుల కేరింతలు ప్రదర్శించారు. ప్రజలకు రవాణా అంతరాయం కలగకుండా పోలీసు వారు తగిన బందోబస్తు సిబ్బందిని ఏర్పాటు చేసి జాగ్రత్తలు తీసుకున్నారు. సినిమా రిలీజ్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం టికెట్ల రుసుము పెంపుకు అనుమతించడం జరిగిందని సినిమా థియేటర్ల యాజమాన్యులు తెలిపారు.

## హారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు చేయూత



ఖాజీపేట, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ఖాజీపేటలో మంగళవారం రోజున పేద ముస్లిం కుటుంబాలకు సహారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు ఫౌండర్ నిర్వహకుడు సౌకత్ అలీ పేర్కొన్నారు ఖాజీపేటలోని సైకిల్ బాబు కాంప్లెక్స్ ఆవరణంలో 30 పేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు అనంతరం ఫౌండర్ నిర్వహకుడు సౌకత్ అలీ మాట్లాడుతూ తను కువైట్ లో ఉంటూ 2018 సంవత్సరం నుండి పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసేవాడని కరోనా నేపథ్యంలో కొద్దికాలం పంపిణీ కార్యక్రమానికి ఆటంకం జరిగిందన్నారు ఈ నెల నుండి ప్రతినెలా నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తామన్నారు అంతేకాకుండా తన సొంత ఖర్చులతో పేద కుటుంబాలకు తమ వంతు సాహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని సౌకత్ అలీ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఇమామ్ సాబ్ జావీద్ బషీర్ షంషీర్ మున్నా స్వాతి దాదాపీర్ సాధక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేద్దాం


### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి




వేంపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, అధికారంలోకి వచ్చేందుకు కృషి చేద్దామని సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి పిలుపునిచ్చారు. విజయవాడలో జరిగిన నూతన కార్యవర్గ సమావేశంలో ఆయనతో పాటు పిసిసి చీఫ్ షర్మిల, మాణికం ఠాగూర్, పాలక్ వర్మ, రఘువీరారెడ్డి, రుద్రరాజు, కెవిపి రామచంద్ర రావు, శైలజనాథ్, పల్లంరాజు, జేడీ శీలం, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి పలు దిశానిర్దేశాలు చేశారు.


# అట్లూరులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం

### ఇంటింటికి కరపత్రాలు పంపిణీ



అట్లూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డిఏ కూటమి అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలోకి తీసుకెళ్లి వారికి తెలియజేయాలనే ఉద్దేశంతో 'ఇది మంచి ప్రభుత్వం' పేరిట ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది అందులో భాగంగా బుధవారం, గురువారం అట్లూరు మండలంలోని వేమలూరు, మాడపూరు, ముత్తుకూరు, తంబలగొంది పంచాయతీ సచివాలయాలలో అట్లూరు ఎంపీడీవో సుజాతమ్మ , ఏపియం సురేష్ బాబు ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు ఈ సందర్భంగా అట్లూరు టిడిపి మండల అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తిచేసుకుందని చంద్రబాబు ప్రభుత్వంలో పింఛన్ల పెంపు , పేదవాడి ఆకలని తీర్చే అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడం మెగా డీఎస్సీ , రైతులకు ఇన్పుట్ సబ్సిడీతో పాటు నష్టపరిహారాన్ని అందించడం జరిగిందన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో వానలు, వరదనీటి ప్రవాహానికి నిర్వాసితులైన కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మునిపెన్నడు లేని విధంగా వారికి నష్టపరిహారాన్ని సీఎం చంద్రబాబు నాయుడు బాధిత కుటుంబాలకు అందజేశారని అది కేవలం సీఎం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమైందని మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలను సాధ్యమైనంత త్వరగా అమలు చేసేందుకు విధివిధానాలను ప్రభుత్వం రూపొందిస్తుందని త్వరలోనే అక్టోబర్ లో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లను ప్రభుత్వం విడుదల చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు పంచాయతీ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపు మునిరెడ్డి మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు కల్పించడం ఏదైతే మహిళలకు సూపర్ సిక్స్ హామీలలో చెప్పిన విధంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ లను దీపావళికి కానుకగా ప్రభుత్వం ఇవ్వటం జరుగుతుందని రాష్ట్రంలో ప్రతి ఒక్క మహిళ ప్రతి ఒక్క కుటుంబం సంతోషంగా ఉండాలనేదే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయమని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, జయక్రిష్ణారెడ్డి, సురా గంగిరెడ్డి, గోపాల్ రెడ్డి, మన్యం మహేశ్వర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పొత్తపి నరసింహ, అయ్యవారయ్య, సర్పంచ్ ఆర్వి సుబ్బారెడ్డి, బొగ్గుల సుబ్బారెడ్డి, సాంబశివారెడ్డి, కుప్పయ్య, పెద్దమునిరెడ్డి, ఓబుల్ రెడ్డి, కెవి సుబ్బారెడ్డి, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ట్రెక్కింగ్ మానసిక ఉల్లాసాన్నిస్తుంది



మైదుకూరు, మేజర్‌న్యూస్: నిరంతరం ఉరుకులు.. పరుగులు..రణ, ధ్వన శబ్దాలు.. పట్టణీకరణ.. పోటీ తత్వం పెరగడం..ధనార్జనే ధ్యేయంగా.. ముందుండాలనే తపన.. సమాజ హిత రహితం.. నిత్యం ఒత్తిడితో కూడిన జీవన విధానం.. వెరసి మానసిక ప్రశాంతత కరువైంది నేడు. దీంతో మానసిక ఉల్లాసానికి ఒక్కరోజు ట్రెక్కింగ్ ఎంతో ఉపయోగ పడుతుందని ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా బొమ్మిశెట్టి రమేష్ రచయిత, చరిత్ర పరిశోధకులు చెబు తున్నారు. కడప జిల్లాలో మైదుకూరుకు సమీపంలోని శ్రీలంకమల్ల అభయా రణ్యం .. అన్నమయ్య జిల్లాలో హార్సీ హిల్స్, తిరుపతి తలకోన వంటి ప్రదే శాలలో ఏదో ఒక ప్రాంతాన్ని ఎన్నుకొని ఒక్కరోజు ట్రిక్కింగ్ చేసి కొండకోనల్లోని సెలయేటి అందాలు, పక్షుల కిలకిల రావాలు, పచ్చని ప్రకృతి చూసి ఆనందాన్ని ,ఉల్లాసాన్ని పొందాలని చరిత్రపరిశోధకులు చెప్పారు. మన దైనందిత కార్యక్రమాలను ప్రక్కన పెట్టి ఒకరోజు ట్రెక్కింగ్ చేయడం వల్ల హృ ద్రోగాలను పోగొట్టుకోవచ్చు , ఆత్మవిశ్వాసం, ప్రకృతితో బంధం, మెరుగైన నిద్ర, ఆధ్యా త్మిక అభివృద్ధి, మనుగడ నైపుణ్యాలు, విటమిన్ డి, నాయకత్వ లక్షణాలు పెంచు కోవచ్చునని విశదీకరించారు. గతంలో తలకోన, మై మైదుకూరు మండలం తిప్పిరెడ్డి పల్లె నల్లమల అటవీ ప్రాంతం లోని శివుని సెలకు ట్రెక్కింగ్ చేశానని రచయిత తెలిపారు. ట్రెక్కింగ్ చేసేవారు మానసికంగా దృఢంగా ఉండాలన్నారు.. ముందుగా ఏ ప్రాంతానికి వెళుతున్నారో అక్కడే ఉండే అధికారుల పర్మిషన్ తీసుకొని రుక్సాక్ బ్యాగ్ ( పెద్ద బ్యాగు), నీరు , పౌష్టికాహారం, ఒక కర్ర, ట్రెక్కింగ్ షూస్, డ్రై టీషర్ట్స్, ప్రాంతం గురించి బాగా తెలిసిన గైడును తీసుకెళ్లాలని ఆయన వివరించారు.


## నిషేధిత ప్లాస్టిక్ కవర్స్ వాడితే చర్యలు తప్పవు

### మున్సిపల్ కమిషనర్ రాముడు



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలో నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు తప్పమని మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. వాటిలో భాగంగా గురువారం మున్సిపల్ కమిషనర్ రాముడు ఆదేశాను సారం పులివెందుల పురపాలక సంఘం పరిదినందు ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం, ప్లాస్టిక్ గ్లాసులు మొదలగు వాటిని వాడకూడదని మెయిన్ రోడ్డు నందలి అంగళ్ళు,హొటళ్ళు మొదలగు వాటి యజమానులకు తెలియ జేస్తూ సచివాలయం శానిటరీ సెక్రటరీలు అవగాహన కల్పించడం జరిగినది.ఇందుకు విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ ను తరలిస్తే సహించేది లేదు



కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్:ఎంఎస్ఎం ఈ టెక్నాలజీ సెంటర్ ను కొప్పర్తి పారిశ్రామిక కేంద్రం నుండి తరలిస్తే సహించేది లేదని దానికి సంబంధించిన తెచ్చిన జీవో నెంబర్ 56ను రద్దు చెయ్యాలని, శ్రీశైలంలో నీటి మట్టాన్ని మినిమం బాలన్స్ వరకు నిలువ చేయాలని కోరుతూ,రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ రవిశంకర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ప్లే కార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ, ఎం ఎస్ ఎం ఈ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 2006 చట్టానికి అనుగుణంగా వివిధ రంగాలలో శిక్షణ నైపుణ్యత మార్కెటింగ్ ను అభివృద్ధి చేసేందుకు ఎం ఎస్ ఎం ఈ టెక్నాలజీ సెంటర్లను కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక కేంద్రంలో ఉత్తర బ్లాక్ లో 250 కోట్ల అంచనా వ్యయంతో, 19.5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిందన్నారు. ఎంతో ఆశతో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల చిరు ఆశల పై నీళ్లు పోసే విధంగా ఉందని ఆయన అన్నారు చంద్రబాబు ప్రభుత్వం సి ఆర్ డి ఏ కు తరలిస్తూ జీవో నెంబర్ 56 ను తీసుకురావడం దుర్మార్గమన్నారు ఈ చర్యలు వైయస్ జగన్మోహన్ రెడ్డి పై రాజకీయ కక్ష సాధింపులో బాగామేనని ఆయన అన్నారు చంద్రబాబు నిర్లక్ష్యం వల్ల రాయలసీమ ఎడారిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి మక్బుల్ భాషా నగర కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మీదేవి బాల చెన్నయ్య సుబ్బరాయుడు ఆర్టీయు నాయకులు గంగన్న పెంచలయ్య ఓబులేసు అజయ్ దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం నాయకులు వెంకటేష్ ఓబులు ఓవయ్య, పార్టీ నగర కమిటీ సభ్యులు రవి విజయ్ శ్రీనివాసులు రెడ్డి రైతు సంఘం నాయకులు ప్రతాపరెడ్డి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం బాటిల్‌లు స్వాధీనం

### ఎస్ఐ కొండారెడ్డి

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల లోని అంబేదర్ సర్కిల్ వద్ద 24 ప్లాస్టిక్ మద్యం సీసాలు అక్రమంగా తరలిస్తున్న ఐపతి తిరుపాలమ్మను అరెస్ట్ చేసి, ఆమె వద్ద 3600/- రూపాయల నగదును స్వాధీనం చేసుకుని ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

# ఇంటింటి ప్రచారంలో ఇది మంచి ప్రభుత్వం



యర్రగుంట్ల మేజర్ న్యూస్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి గడచిన వంద రోజులు పూర్తి కావడంతో పట్టణ పరిధిలోని మూడవ వార్డులో గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వంద రోజుల్లో చేపట్టిన కార్యక్రమాలపై ఇది మంచి ప్రభుత్వం బ్రోచర్ ను టిడిపి సీనియర్ నాయకులు కొండారెడ్డి, తుంగ చంద్రమోహన్ యాదవ్, రఫీలు ఇంటింటికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తుందని వారు కొనియాడారు.నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ప్రకటన, అనేక మంది పేదల ఆకలి తీర్చుతున్న అన్న క్యాంటీన్ల ఏర్పాటు జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల్లో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మహమ్మద్ రఫీ, శివ సచివాలయ ఎడ్యుకేషన్ సెక్రటరీ రూప, అమినిటీ సెక్రటరీ సుమంత్, వీర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయలసీమకు ద్రోహం చేయడం చంద్రబాబుకు తగదు

### ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుబ్బమ్మ




కడప సిటీ మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు రాయ లసీమ జిల్లాలపై కక్ష సాధింపు చర్యలు మానుకో వాలని, నిరుద్యో గులకు ఉపాధి అవకాశాలు ఇచ్చే ఎంఎస్ఎంఈ సెంటర్‌ను అమరా వతికి తరలించే దుర్మార్గపు ఆలో చనలు విరమించుకోవాలని అఖిల ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుబ్బమ్మ డిమాండ్ చేశారు గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాయలసీమ జిల్లాల నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు లభించే విధంగా కడప జిల్లా లోని కొప్పర్తి ని మెగా ఇండస్ట్రియల్ హబ్బుగా మార్చాలని ప్రయత్నించ డం జరిగిందన్నారు, 2024- 25 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం కొప్పర్తి అభివృద్ధికి బడ్జెట్ కూడా కేటాయించడం జరిగిందని చెప్పారు, ప్రస్తుత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం రాయలసీమ ను అభివృద్ధి చేయకుండా ఇక్కడ ఉన్న ఎంఎస్ఎంఈ సెంటర్‌ను అమరావతికి తరలించడానికి ప్రయత్నం చేయడం దుర్మా ర్గమన్నారు. చంద్రబాబు ముఖ్యంగా కడప జిల్లా పై నిరంకుశ ధోరణి అవలంభిస్తు న్నారని విమర్శించారు ఈ మధ్యకాలంలోనే పులివెందుల మెడికల్ కళాశాలకు సీట్లు రానివ్వకుండా నేషనల్ మెడికల్ కౌన్సిలింగ్ కు పులివెందుల మెడికల్ కళాశాలకు సీట్లు కేటాయించలేమని లేఖ రాయడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు దుష్ట బుద్ది బయట పడిందన్నారు కడప జిల్లా పై మొండి వైఖరి అవలంభిస్తే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 56 ద్వారా కొప్పర్తిలోని ఎంఎస్ఎంఈ సెంటర్లు అమరావతికి తరలించాలనే దుర్మా ర్గపు ఆలోచనలు విరమించుకోవాలని హితవు పలికారు లేకుంటే రాయలసీమ జిల్లాల వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# చెస్ పోటీల్లో శ్రీచైతన్య ప్రతిభ

### జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు




వేంపల్లె, మేజర్ న్యూస్: నియోజకవర్గ స్థాయిలో స్కూల్ ఆఫ్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చెస్ పోటీల్లో శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. అండర్-14 విభాగంలో టి.తనుశ్రీ, అండర్-17 విభాగంలో వై.పార్వతి లు మొదటి స్థానాలను కైవసం చేసుకుని జిల్లాస్థాయి చెస్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి ప్రతిభ చూపిన విద్యార్థుల పట్ల, శిక్షణ ఇచ్చిన పిఇటి మాస్టర్ల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే వారిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు.

## పరిశుభ్రత,స్వచ్ఛతపై అవగాహన




వేంపల్లె మేజర్‌న్యూస్: పరిశుభ్రత, స్వచ్ఛతపై స్థానిక ప్రజలకు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అవగాహన కల్పించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుల్ రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా ద్వారా గురువారం స్థానిక గురుగువీధిలోని ప్రజలకు విద్యార్థులు చక్కగా వివరించారు. పరిశుభ్రతే ఆరోగ్యానికి ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని కోరారు. దీంతో పాటు వ్యక్తిగత శుభ్రత కలిగి ఉండాలని ప్రజలను సూచించారు. అలాగే చికెన్ గున్యా, డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆ విధిలో ఉన్న దాదాపు 400 గృహాలకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు.

## వాహన తనిఖీలో పెండ్లిమర్రి ఎస్ఐ



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :మండలంలోని వెల్లటూరు గ్రామంలో ఈరోజు సాయంకాలం వాహన తనిఖీలలో భాగంగా సరియైన పత్రాలు లేని వారికి జరిమానా వేయడం జరిగింది..

# ఆధునిక కాలానికి భగవద్గీతే ఆవశ్యకత

### డా..చింతకుంట శివారెడ్డి



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ లాంటి ఎంతో మంది మహనీయుల ఆలోచనా దృక్పథాన్ని మార్చిన ఉత్తమ గ్రంథం 'భగ వద్గీత'ని డా.చింతకుంట శివారెడ్డి అన్నారు. కడప పట్టణం లోని విశ్వనా థపురంలోని శివాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో హిందూ ధర్మప్రచార పరిషత్, కడపశాఖ తరపున తి.తి.దే.సూపరిడెంట్ ఇ. ఢిల్లీ రెడ్డి, ప్రోగ్రాం అసిస్టెంట్ టి.గోపీబాబు పర్యవేక్షణలో 'ఆధునికకాలానికి భగవద్గీత ఆవశ్యకత' అనే అంశంపై గురువారం ఆధ్యాత్మిక ప్రసంగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానవక్తగా విచ్చేసిన డా.చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ ఎటూతోచని స్థితిలో ఉన్న ఎంతోమంది మహనీయుల ఆలోచనా సరళిని మార్చిన ఉత్తమ గ్రంథం భగవద్గీతని, ఇటీవల ఒలంపిక్స్‌లో రజత పథకాల్ని సాధించిన మనూ భాకర్‌కు కూడా ఒకప్పుడు తాను ఓడిపోయి నప్పుడు భగవద్గీత ప్రేరణనిచ్చిం దన్నారు. ఈనాటి యువత పెడదారిన పడకుండా సన్మార్గంలో పయనింపజేసేలా భగవద్గీతను రోజూ పారాయణం చేయించాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం అర్చకులు శ్రీకాంత్‌స్వామి, విశ్వనాథపురం భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం: ఎంపీడీఓ




కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో గురువారం ఎంపీడీవో మహబూబ్బీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో ఉన్న చెత్తాచెదారాన్ని, పిచ్చి మొక్కలను పరిశుభ్రపరిచారు. మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు .ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది హెల్త్ సిబ్బంది కలసపాడు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో గా అలవలపాటి ముకుందా రెడ్డి



ముద్దనూరు మేజర్‌న్యూస్: ముద్దనూరు మండల ఎంపీడీవోగా అలవలపాటి ముకుందా రెడ్డి గురువారం ఉదయం ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. గతంలో గండి క్షేత్రం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అసిస్టెంట్ కమిషనర్‌గా విధులను నిర్వహించి నట్లు ఆయన తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధుల నిర్వహణలో భాగంగా ప్రజలు తమకు సహకారాన్ని అందించాలని కోరారు.